నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 28, డిసెంబర్ 2022 | 16 పేజీలు



# అంగరంగ వైభవంగా శ్రీనివాస శోభాయాత్ర



**-గోవింద మాల భక్త బృందంతో కలిసి కోలాటం, భజనలు చేసి సందడి చేసిన మంత్రి జగదీష్‌రెడ్డి**

**సూర్యాపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో గోవింద మాల భక్త బృందం నిర్వహించిన శ్రీనివాస శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. గోవింద మాల మండల పూజ అనంతరం సాగినపేట పుర వీధులలో సాగిన వెంకటేశ్వర స్వామి

2లో...



# నేటి నుంచి రైతుబంధు.. జమ

**నడిగూడెం,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రైతుబంధు పథకం పెట్టుబడి సాయం నేటి నుంచి రైతుల ఖాతాల్లో జమ కానుంది. యాసంగి వ్యవసాయ పనులు ముమ్మ రంగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పెట్టుబడి సాయం నేరు గా రైతుల ఖాతాల్లో జమ చేస్తుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.



వ్యవసాయ పెట్టుబడిని నగదు రూపం లో రైతులకు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని 2018, ఫిబ్రవరి 25న ప్రకటించింది. అదే సంవత్సరం మే 10న కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించారు. మొదటిసారిగా ధర్మరాజుపల్లి రైతులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా చెక్కులను అందుకున్నారు. 2018, వానాకాలంలో

2 లో..

# అన్నదాతలకు తప్పని.. తిప్పలు

**రెండేళ్లుగా కార్యాలయంలోనే మూలుగుతున్న సాదాబైనామా ఫైల్స్ పట్టించుకోని అధికారగణం**

**గుండాల ప్రభాతవార్త : భూ సమస్యల పరిష్కారంలో భాగంగా రైతుల నుండి స్వీకరించిన సాదాబైనామ దరఖాస్తులు రెండేళ్లుగా రెవెన్యూ కార్యాలయాల్లోనే మూలుగుతున్నాయి. జూన్ 2, 2014లోపు తెల్ల కాగితాలమీద కొనుగోలు చేసిన(సాదా బైనామ) భూములను పట్టాల మార్పిడి చేయడం జరుగుతుందని ప్రభుత్వం నవంబర్ 10, 2020 వరకు రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించింది.**

సైదా బైనామ దరఖాస్తుల్లో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారుగా 1,23,864 మంది మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 15,993 మంది రైతులు సాదాబైనామాలో పట్టాలు మార్చాలంటూ దరఖాస్తు చేసుకున్నారు. గుండాల మండలంలో సుమారు 17,18 మంది రైతులు



2 లో..

# బిటి రహదారులకు మహర్దశ

2లో...



**చిట్యాల రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త**
నకిరేకల్ నియోజకవర్గంలోని పలు మండలాల రహదారులకు మహర్దశ పట్టనుంది. ఏళ్ల తరబడి గుంతలు పడి కంకర తేలి బీటీ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి మరమ్మత్తులకు గాను రూ. 10.45 కోట్లతో మొత్తం నాలుగు బిటి రహదారి మరమ్మత్తు పనులకు నిధులు మంజూరయ్యాయి. ఈ రోడ్ల మరమ్మత్తు పనుల కోసం ఆయా గ్రామాల ప్రజలు

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి 2లో...

# సరిహద్దులు దాటుతున్న బియ్యం

2 లో..

**జిల్లాలో యథేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా**
**డీలర్ల నుండి సేకరిస్తున్న వ్యాపారులు**

**నల్లగొండ జిల్లా సరిహద్దులో నిఘా కొరవడడంతో రేషన్ దందా యథేచ్ఛగా సాగుతుంది. పిడిఎస్ బియ్యాన్ని రాత్రి పగలు తేడా లేకుండా అక్రమార్కులు తుంగతుర్తి నియోజకవర్గ పరిసర ప్రాంతాల నుండి తరలిస్తున్నారు. పోలీసు అధికారులు అడపా దడపా తనిఖీలు చేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదు. దీంతో అక్రమ వ్యాపారం అధికారుల కళ్లు కప్పి సాగుతుంది.**

**శాలిగౌరారం, ప్రభాతవార్త**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఖచ్చితంగా బియ్యం పంపిణీ చేసు_న్నాయి. తెలంగాణలో ఒక్కొక్కరికి ఐదు కెజిల చొప్పున కిలో ఒక్క రూపాయి చొప్పున పంపిణీ చేసేవారు.



**పట్టించుకోని రెవెన్యూ అధికారులు**

# నేడు రైతుల ఖాతాల్లో రైతుబంధు జమ

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎకరానికి రూ. 4 వేలు రైతుబంధు పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ అయింది. 2019-20 సంవత్సరంలో పెట్టుబడి సాయాన్ని ఎకరానికి రూ. 4 వేల నుండి రూ. 5 వేలకు ప్రభుత్వం పెంచింది. ఎరువులు, విత్తనాలు, రసాయనాలు తదితర వ్యవసాయ సామాగ్రిని కొనుగోలు చేసుకునేందుకు పెట్టుబడి సాయం ఎంతగానో రైతులకు ఉపయోగపడింది. గ్రామాల్లో వ్యవసాయ ఉత్పత్తులు పెంచేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రశంసించదగ్గ విషయమని రైతులు పేర్కొంటున్నారు. ఈ పథకం కింద ఎక్కువగా సన్న, చిన్నకారు రైతులు ఎంతో ప్రయోజనం పొందారు. నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ తరువాత సంగారెడ్డి, రంగారెడ్డి, ఖమ్మం, నాగర్‌కర్నూలు జిల్లాలు ఉన్నాయి. వానాకాలం, యాసంగి సీజన్‌లు ప్రారంభం కాగానే నాలుగు రోజులు అటు ఇటుగా పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ అవుతుంది. ఈ పథకం అమలు విషయంలో ప్రభుత్వం ఎక్కడ కూడా నిర్లక్ష్యం, జాప్యం చేయకుండా పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పథకానికి మంచి స్ప oదన ఉండడం, అందరి ప్రశంసలను పొందడంతో ఈ ఏడాది జనవరి 3 నుండి 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతుబంధు వారోత్సవాలు కూడా నిర్వహించారు. పెద్ద ఎత్తున గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టి పథక ప్రాముఖ్యత, రైతులకు కలుగుతున్న ప్రయోజనాన్ని తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ప్రస్తుతం గ్రామాల్లో యాసంగి వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నారుమళ్ల సిద్ధం చేశారు. ఇప్పటికే 50 శాతం మేరకు వరి నాట్లు వేశారు. కొందరు రైతులు వెదజల్లుడు పద్ధతిలో వరి నాట్లు వేయగా మరికొందరు నారుమళ్ల పోసి నాట్లు వేస్తున్నారు. సమయానికి రైతుబంధు పెట్టుబడి సాయం జమ కానున్న నేపథ్యంలో రైతులు పెట్టుబడికి ఉపయోగించుకునే అవకాశం కలిగింది. నేటి నుండి రైతుబంధు పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం ప్రారంభించి సంక్రాంతి పర్వదినం వరకు పూర్తిగావించనున్నారు. నాట్లు వేసే ప్రక్రియను అప్పటిలోగా పూర్తి చేసేలా రైతులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. సాగర్ ఎడమ కాలువ కింద నాట్లు వేసే కార్యక్రమం కొనసాగుతుంది. చెరువులు, వ్యవసాయ బావులు, బోర్ల కింద నాట్లు వేయడం పూర్తిగావించారు. వెదజల్లే పద్ధతితో తక్కువ ఖర్చు అవుతుండడంతో రైతులు సదరు పద్ధతి అమలుకే మొగ్గు చూపుతున్నారు. ఈ విషయంలో వ్యవసాయశాఖ అధికారులు సూచనలు, సలహాలు పాటిస్తూ ముందుకు సాగుతున్నారు.

# అన్నదాతలకు తప్పని తిప్పలు

**(మొదటి పేజీ తరువాయి..)**

దరఖాస్తులు చేసుకున్నారు. జిల్లాలో 17 మండలాలు ఉండగా అత్యధికంగా సాదాబైనామ దరఖాస్తులు అడ్డగూడూర్ మండలంలో అత్యధికంగా 2040 దరఖాస్తులు వచ్చాయి. ఇదిలా ఉండగా ఏండ్లు గడిచిపోతున్నా సాదాబైనామ దరఖాస్తులు తహశీల్దార్ కార్యాలయంలో మూటల్లోనే మూలుగుతున్నాయి. ఇప్పటికే దరణి పోర్టల్ వచ్చి ఏండ్లు గడిచిపోతున్నా వాస్తవ విస్తీర్ణం ఉన్నదానికంటే సెంటు భూమి అదనంగా ఇన్‌లైన్‌లో నమోదైనట్లు ఉంటే ఎటువంటి క్రయవిక్రయాలు జరగడంలేదు. దీనికితోడు దరణి పోర్టల్ రాకముందు సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం ద్వారా భూములను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు పెండింగ్ ముటేషన్ ఆన్‌లైన్ ద్వారా మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటే తిరస్కరణకు గురవుతున్నాయి. దీంతో పెండింగ్ ముటేషన్ కింద వేలాది రూపాయలు అప్పుసప్పు చేసి మీసేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి చెల్లించినప్పటికీ ఆర్ఎస్ఆర్ వ్యత్యాసాలతో తిరస్కరణకు గురవుతున్నాయి. దీంతో వేలాది రూపాయలు నష్టపోవాల్సిన దుస్థితి నెలకొన్నది. దీనికి తోడు భూ రికార్డుల ప్రక్షాలనలో భాగంగా నిర్వహించారు. ఎల్ఆర్ఈపి రికార్డుల సవరణ కార్యక్రమంలో ఆన్‌లైన్ పహాని రికార్డులు భూములకు సంబందంలేని రైతుల వివరాలు పొరపాటున నమోదయ్యాయి. ఫలితంగా ఒక సర్వే నెంబర్‌లో ఉండాల్సిన భూములకంటే అధనంగా నమోదైనందున భూముల సవరణలో ప్రభుత్వం నుండి ఎన్ని ఆప్షన్‌లు ఇచ్చినా ప్రయోజనం చేకూరకపోవడమే కాకుండా వేలాది రూపాయలు అన్నదాతలు నష్టపోతున్న పరిష్కార మార్గం చూపడంలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందుతున్నారన్న ఆరోపన లేకపోలేదు. వాస్తవంగా ప్రభుత్వం నుండి క్షేత్రస్థాయిలో రెవెన్యూ రికార్డులు పరిశీలన చేసి అనేక దస్త్రాల ప్రతులు జతపర్చిన ఆర్ఎస్ఆర్‌లో అరసెంటు భూమి ఎక్కువ నమోదైనట్లేతే లబ్దిదారుల దరఖాస్తులు తహశీల్దార్ కార్యాలయంలోనే తిరస్కరణకు గురవుతున్నాయి. గత 2 ఏళ్ల క్రితం సాదాబైనామాలో దరఖాస్తు చేసుకున్న వేలాదిమంది రైతుల దరఖాస్తులు మీసేవ కేంద్రాల ద్వారా పట్టాల మార్పు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ప్రస్తుత దరణి పోర్టల్‌లో స్పష్టంగా కనిపిస్తున్నా రైతుల సమస్యలు మాత్రం తీరిన దాఖలాలే లేకపోవడంతో నిత్యం అనేక మంది రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా ప్రదక్షణ చేయాల్సిన దుస్థితి నెలకొంది. రెవెన్యూ దరణి పోర్టల్‌లో రికార్డుల సవరణ అధికార బాధ్యతలను తహశీల్దార్‌కు ఇచ్చి మరోమారు భూ రికార్డుల ప్రక్షాళణ చేపడితే క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలకు చెక్ పెట్టినట్లు అవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఏళ్ల తరబడి నుండి పేరుకపోతున్న భూ సమస్యల పరిష్కారానికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసి తప్పులు చేసే అధికారులపై కొరడా జలిపిస్తే మరోమారు గ్రామాల్లో భూ సమస్యలు తలెత్తవని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# సరిహద్దులు దాటుతున్న బియ్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

అయితే కోవిడ్ తరువాత ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ అన్న యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి మరో ఐదు కిలోల చొప్పున బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తూ వస్తుంది. జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమాలకు అడ్డాగా మారింది. నల్లగొండ జిల్లా సరిహద్దులో నిఘా కొరవడడంతో రేషన్ దందా యధేచ్చగా సాగుతుంది. పిడిఎస్ బియ్యాన్ని రాత్రి పగలు తేడా లేకుండా అక్రమార్కులు తుంగతుర్తి నియోజకవర్గ పరిసర ప్రాంతాల నుండి తరలిస్తున్నారు. పోలీసు అధికారులు అడపా దడపా తనిఖీలు చేస్తున్నప్పటికీ రెవిన్యూ అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదు. దీంతో అక్రమ వ్యాపారం అధికారుల కళ్లు కప్పి సాగుతుంది. గత నెల నవంబర్ 12న ఉదయం మండలంలోని రామానుజపురంలో లోడ్ చేసుకుని వస్తుండగా ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు మనిమిద్దె క్రాస్‌రోడ్డులో బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 10 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారు. జిల్లాలో ఈ దందా ఏ స్థాయిలు జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. తుంగతుర్తి నియోజకవర్గంలో శాలిగౌరారం, మోత్కూరు, అర్వపల్లి, తిరుమలగిరి, అడ్డగూడూరు, మండలాలు సరిహద్దున ఉండడంతో ఇక్కడి బియ్యాన్ని సేకరించి దళారులు మిల్లులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో లబ్దిదారులకు రేషన్ దుకాణాల్లో రాయితీపై కొనుగోలు చేసిన బియ్యాన్ని మార్కెట్‌కు విక్రయించే అధికారుల నిఘా పెరగడంతో ఇది చాలా వరకు తగ్గింది. ఇదే అదునుగా భావించిన కొంత మంది రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ చేసేటప్పుడు వేలిముద్రలు వేయించుకుని కిలోకు రూ. 8 వరకు చెల్లిస్తున్నారు. సదరు వ్యక్తులు డీలర్ల నుండి సేకరించిన బియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా మారుమూల ప్రాంతాలు మండల సరిహద్దు ప్రాంతాల్లో డిసిఎం, టాటా ఏస్ వాహనాల్లో ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు. ఈ విధంగా సేకరించిన దళారులు కిలో రూ. 13 నుండి 16 వరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. దళారులకు అధికారుల అండ దండలు ఉండడంతో ప్రతి నెలా అక్రమ రవాణా జోరుగా సాగిస్తున్నారు. జిల్లాలోని ఒక ప్రాంతంలో రీసైక్లింగ్ పేరుతో ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యంతో మరికొన్ని వడ్ల బియ్యం కలిపి అమ్ముతున్నారు. మండలంలో అక్రమ రేషన్ బియ్యం నిల్వలు ఉన్నట్లు రెవిన్యూ అధికారులకు ప్రజలు సమాచారం అందిస్తున్న పట్టించుకోవడం లేదని ఆరోపణలున్నాయి. ఈ వ్యాపారం ప్రతి నెలా 4వ తేదీ నుండి 8వ తేదీలోపు జోరుగా సాగుతున్నట్లు సమాచారం.

**అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తాం: సతీష్, ఎస్ఐ శాలిగౌరారం**



మండలంలోని గ్రామాల్లో రేషన్ వ్యాపారంపై నిఘా ఉంచాం. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేస్తాం. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై తమకు లేదా 100 నెంబర్‌కు సమాచారం అందించాలి.

# అంగరంగ వైభవంగా శ్రీనివాస శోభాయాత్ర

శోభాయాత్రలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు. గోవింద మాల భక్త బృందంతో కలిసి భక్తి పారవశ్యంలో మునిగిన మంత్రి కోలాటలు, భజనలు చేసి సందడి చేశారు. ధనుర్మాసం ముక్తికి మార్గం.. మార్గశిరం శ్రీమన్నారాయణుడి ఆరాధనతోపాటూ పలు పర్వదినాల సమాహారం మార్గశిర మాసం అన్నారు. మహావిష్ణువుకు ఎంతో ప్రీతికరమైన ఈ మాసంలో చేసే పూజలూ, ఉండే ఉపవాసాలతో సకల శుభాలు కలుగుతాయని శాస్త్రాలు చెబుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు, గోవింద మాలా దారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిటి రహదారులకు మహర్దశ

ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారు. దీంతో ఆయా మ oడలాల ప్రజలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు.

**బీటీ రోడ్ల మార్గాలు...మంజూరైన నిధులు...**

చిట్యాల మండలంలో జాతీయ రహదారి నుండి వనిపాకల వయా వట్టిమర్తి బీటీ రోడ్డు మరమ్మత్తులకు రూ. 1.16 కోట్లు, గుండ్రాంపల్లి జాతీయ రహదారి నుండి పేరేపల్లి వయా ఏపూర్ రోడ్డు మరమ్మత్తులకు రూ. 1.84 కోట్లు నిధులు మంజూరయ్యాయి. రామన్నపేట మండలంలో రామన్నపేట - అమ్మనబోయలు పిడబ్ల్యుడి రోడ్డు నుండి లక్ష్మాపురం వరకు గల రోడ్డు మరమ్మత్తులకు రూ. 3.30 కోట్లు, చిట్యాల - భువనగిరి రోడ్డు నుండి జైకేసారం వయా సిరిపురం వరకు రూ. 4.15 కోట్లు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు.

**పలు బీటీ రోడ్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు: చిరుమర్తి లింగయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే**



అధికారులు రహదారులపై అనేకసార్లు కసరత్తులు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు బీటీ రోడ్ల మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు పంపించాము. ఎట్టకేలకు పలు మండలాల్లోని రోడ్లకు చేసిన కృషి ఫలించింది. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, జగదీష్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే రోడ్ల మరమ్మత్తులకు పనులు మొదలుపెడతాం.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**నకిరేకల్ ఏరియా ఆసుపత్రి తనిఖీ**

**నకిరేకల్, 27డిసెంబర్, ప్రభాతవార్త:** ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నకిరేకల్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఓపి విభాగంను తనిఖీ చేసి, ఆసుపత్రికి వచ్చే రోగులకు నిర్వహించే టిహబ్‌ల్యాబ్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. పత్రినెల 12వందలు టెస్టులకు టిహబ్ దయాగ్నోస్టిక్ కేంద్రంకు పంపుతున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ఆసుపత్రిలో వార్డులను కలెక్టర్ పరిశీలించారు. గైనిక్ వార్డుల పైకప్పు పెచ్చులూడి, లీకేజ్ అవుతుండటం గమనించి రిపేరుకు నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని , వైద్య మౌలిక సంస్థ ఈఈని ఆదేశించారు. ఆసుపత్రి హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి అనుమతిలేకుండా విధులకు గైర్హాజరు అవుతున్న డాక్టర్‌పై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు సిఫారసు చేయాలని ఆదేశించారు. అనంతం వంద దపడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట డిసిహెచ్ ఎస్ డాక్టర్ మాతృ, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనాథ నాయుడు తదితరులు ఉన్నారు.

# కొత్త కొండ జాతర సమీక్ష సమావేశం

**కోవిడ్ నిబంధనలతో జాతర నిర్వహించాలి : అదనపు కలెక్టర్ సంధ్యారాణి**

***భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 27:*** కొత్త కొండలో సంక్రాంతి పర్వదినాన జరిగే జాతర పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించిన జాతర సమీక్ష సమావేశం కు ఎమ్మెల్యే సతీష్ బాబు జెడ్పిచైర్మన్ సుధీర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరను సందర్శించే ప్రతి భక్తుడికి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అన్నారు. వచ్చే ఏడాది జరిగే సంక్రాంతి పర్వదిన జాతర బ్రహ్మోత్సవాలకు మూడు నుంచి ఐదు లక్షల భక్తులు పాల్గొంటారని రవాణా ట్రాఫిక్ నియంత్రణ తాగునీరు లైటింగ్ మరుగుదొడ్లు అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను సూచించారు. ఎక్కువ మంది భక్తులు రాన్నున నేపథ్యంలో రహదారిపై ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికా రులు ఆదేశించారు. తాగు నీటి సమస్య లేకుండా ఏర్పాటు చేయాలని అంటున్న కట్టుదిట్టంగా పారిశుద్ధ నిర్మాణం చేపట్టాలని మండల అధికారులను కోరారు. ప్రతి భక్తుడు కోవిడ్ నిబంధన పాట్టించేలా చేడాలని హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని అదనపు జిల్లాకలెక్టర్ సంధ్యారాణి సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాజిపేట్ ఏసీపీ శ్రీనివాస్ ఎమ్మార్వో ఉమారాణి ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జెడ్పిటిసి వంగ రవి ఎంపీడీవో ఎల్ భాస్కర్ స్థానిక సర్పంచ్ దూడల ప్రమీల సంపత్ ఎంపిటిసి రాజమణి శ్రీనివాస్ కుమార్ వంగర ఎస్సై మౌనిక రెడ్డి దేవస్థానం ఈవో కిషన్ రావు దేవస్థానం చైర్మన్ మాడిశెటి కుమారస్వామి అన్ని శాఖల జిల్లా అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు దేవస్థానం పాలకవర్గ సభ్యులు భక్తులు అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యకాస రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

మునగాల, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఈ నెల 29 నుండి 31 వరకు ఖమ్మం పట్టణంలో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మహాసభల కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్షాల సహకారంతో యుపిఎ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రోజు రోజుకు నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఉపాధి హామీ కూలీ రోజుకు రూ. 235 ఇస్తుంటే కేరళలో రోజుకు రూ. 640 ఇస్తున్నదని తెలిపారు. వ్యవసాయ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలకు మునగాల మండల కేంద్రం నుండి 100 మంది వ్యవసాయ కార్మికులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల నాయకులు నారగాని లక్ష్మయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, రైతు సంఘం గ్రామ అధ్యక్షుడు దేవరం శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం వెంకన్న, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సిరికొండ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



# ఆంగ్లంలో విద్యార్థులకు పోటీలు

అనంతగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆంగ్ల భాషలో స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ అనే అంశాలపై పోటీలు నిర్వహించనున్నట్లు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎల్టా) జిల్లా జాయింట్ సెక్రటరీ పొనుగోటి కోటయ్య తెలిపారు. ఈ పోటీలు పాఠశాల స్థాయిలో ఈ నెల 29న, మండల స్థాయిలో జనవరి 7న, జిల్లా స్థాయిలో జనవరి 22, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 13న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి పోటీలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మాత్రమే పాల్గొనాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో ఆంగ్ల భాషలో నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం, వారిలో సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ పోటీ పరీక్షలు ఎంతగానో తోడ్పడ తాయన్నారు. ఆంగ్ల భాషపై ఉన్న ఫోబియాను విద్యార్థులు పోగొట్టుకుని ఆంగ్ల భాషపై పట్టు సాధించడానికి ఈ పరీక్షలు ఉపయోగపడతాయి. ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులు తమ పాఠశాలలోని విద్యార్థులు ఇట్టి పోటీలలో పాల్గొనేందుకు సంసిద్ధులను చేయాలన్నారు.

# ఛలో ఖమ్మంను జయప్రదం చేయాలి

మునగాల, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఈ నెల 29 నుండి 31 వరకు ఖమ్మం పట్టణంలో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్రి శ్రీరాములు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ, వ్యకాస మండల కమిటీ బాధ్యులు, గ్రామశాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వామపక్షాల సహకారంతో యుపిఎ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రోజు రోజుకు నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఉపాధి హామీ కూలీ రోజుకు రూ. 235 ఇస్తుంటే కేరళలో రోజుకు రూ. 640 ఇస్తుందని తెలిపారు. వ్యవసాయ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలకు మునగాల మండల కేంద్రం నుండి 100 మంది వ్యవసాయ కార్మికులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, స్టాలిన్‌రెడ్డి, బట్టుపల్లి ఉపేందర్, సతీష్, వెంకటాద్రి, విజయలక్ష్మి, జ్యోతి, సోమపంగు జానయ్య, ఆరె కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

కోదాడ రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త



పేద మున్నూరు కాపు కులస్థులకు అండగా ఉండి ఆదుకుంటామని మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్య క్షుడు సన్నీరు మురళి పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ఆవుల శేషు కుటుంబానికి వారి పిల్లల చదువుల నిమిత్తం రూ. 9 వేల ఆర్థిక సహాయాన్ని మున్నూరు కాపు సంఘం నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద మున్నూరు కాపు కులస్థులను ఆదుకునేందుకు సంఘం ఆధ్వర్యంలో ఎల్లవేళలా ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు కంబాల ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షుడు బండ్ల కోటయ్య, సైదులు, హనుమంతరావు, సూర్యప్రకాష్, నవీన్, మేకల శ్రీను, మిరియాల నాగేశ్వరావు, ఆవుల రమేష్, దాసరి శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకు పూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాతలు బేతోజు సరస్వతి, ఉపేంద్రచారి, హైమావతి గుప్తా, విజయలక్ష్మి, సుగ్గుల వెంకట సత్యనారాయణ, శ్రీదేవి, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, వంశీకృష్ణ, అప్పారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి అవకాశాలను ఉపయోగించుకోవాలి

నడిగూడెం, డిసెంబర్ 27 ప్రభాతవార్త



మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్(ఎన్ఎసి) ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ నారాయణ, బిజెపి ఓబిసి జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి మునగాల శ్రీనివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. 90 రోజుల పాటు మహిళలకు కుట్టు శిక్షణ ఇసు _న్న నేపథ్యంలో ఉపయోగించుకుని ఉపాధి అవకాశాలను ఉపయోగించు కోవాలన్నారు. ఎన్ఎసి గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎంతో మంది శిక్షణలో నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం ఉంటుందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, రామకృష్ణ, మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

నడిగూడెం, డిసెంబర్ 27 ప్రభాతవార్త



రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వల్లాపురం గ్రామంలో మంగళవారం జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ బోర్డు ఏర్పాటుతో కార్మికులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఓవర్ లోడ్‌తో వాహనాలు నడుపుతున్నారని విధిస్తున్న జరిమానాలను నిలిపివేయాలన్నారు. జనవరి 4న ట్రాన్స్‌పోర్టు రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలో జాతా నిర్వహిస్తున్నట్లు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, నాయకులు లెనిన్, పాషా, సయ్యద్ హుస్సేన్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు కుర్చీలు విరాళం

నడిగూడెం, డిసెంబర్ 27 ప్రభాతవార్త



మండలంలోని కరివిరాల ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి గంజి శ్రీనివాస్ మంగళవారం 10 కుర్చీలను విరాళంగా ప్రకటించారు. ప్రధానోపాధ్యాయుడు గోపయ్యకు కుర్చీలను అందజేశారు. పూర్వ విద్యార్థిగా పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా దాతను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వీరబాబు, నాయకులు రామిరెడ్డి , నాగేశ్వర్‌రావు, సురేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, వీరయ్య, వెంకటేశ్వర్లు, మోత్కూరి శ్రీనివాస్, ఏలె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ కుక్ పోస్టుకు ధరఖాస్తులు చేసుకోవాలి

మునుగోడు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టును ఒప్పంద పద్ధతిలో సమగ్ర శిక్ష ద్వారా చేయనున్నట్లు మండల విద్యాధికారి కె. నర్సింహ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పోస్టుకు 7వ తరగతిత ఉత్తీర్ణత కలిగి అనుభవం కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల వారు కెజిబివి ప్రత్యేక అధికారిణికి ఈ నెల 29 నుండి జనవరి 4వ తేదీ వరకు ధరఖాస్తులు అందజేయాలన్నారు.

## ఆశ్రమంలో శతకోటి శ్రీరామ నామ జప యజ్ఞం

*రాజాపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*



రాజాపేట శాఖ పర్యవేక్షనలో మంగళవారం మర్కుకు ఆశ్రమంలో శతకోటి శ్రీరామ నామ జపయజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు ఆశ్రమంలో నామార్చన గావించారు. బావానంద స్వామివారి ఆశీర్వాదంతో ఈ కార్యక్రమం జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులుగా వల్లకాటి సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, బెజగం రాజేశ్వర్, మార్త జగదీశ్వర్, రాపోలు రామచంద్రరెడ్డి, బిరు సుదర్శనన, బెజుగం నాగభూషణం, బుడుమ సత్యనారాయణ బెజుగం శ్రీనివాసులు, పెద్ది సంతోస్, కాసోజు బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలో మొక్కల పెంపకాన్ని వేగవంతం చేయాలి

*పెన్‌పహాడ్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*



మండలంలోని వివిద గ్రామాల్లో జరుగుతున్న నర్స రీల్ల మొక్కల పెంపకం పనులను వేగవంతం చేయాలని ఇంచార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో నర్స రీలో జరుగుతున్న పనులను పరిశీలించి మాట్లాడుతూ మట్టిలో కలుపుతున్నత ఎరువులో వర్మి కంపోస్టు కలిపిన మట్టిని బ్యాగులలో నింపాలన్నారు. మళ్లీ హరితహారం కార్యక్రమం వరకు నర్స రరీలో పూర్తి స్థాయిలో మొక్కలు ఉండడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, ఎంపీఓ నరేషన, కార్యదర్శి విజయ్‌కుమార్, వార్డు నెంబర్స్ మల్లెపల్లి లక్ష్మి నర్స య్య, గ్రామ కో ఆప్షన్ సభ్యులు కత్తి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పట్ల వివక్షత చూపరాదు

### ఎంపీపీ భూరెడ్డి కళావతి

*నూతనకల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*




బాలికల విద్య పట్ల లింగ వివక్షత చూపరాదని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మండలం సర్పంచులకు జెండర్ సమానత్వంపై శిక్షన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ బాలికల ఉన్నత విద్యా అవకాశాలకు ఉన్న అడ్డంకులను తొలగించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామ పంచాయితీలో వివాహ నమోదు చేయాలని కోరారు. కుటుంబంలో బాల బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చూడీ లింగారెడ్డి, ఎంపీడీవో ఇందిరా పట్టేటి వినోద రాజు, కొచ్చర్ల బాబు, మరాఠీ రామస్వామి, నరసింహా, గుగులోతు శంకర్‌నాయక్, బొల్లెపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయాలి

*పెన్‌పహాడ్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*



ఈ నెల 29న ఖమ్మంలో నిర్వహించే వ్యకసా బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి రణపంగ క్రిష్ణ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని డి.జి భవన్లో విలేకర్లతో మాట్లాడుతూ సభకు అధిక సంఖ్యలో వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి కామ్రేడ్ పినరాయి విజయన్, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల బారత ప్రదాన కార్యదర్శి కామ్రేడ్ బి. వెంకట్, తెలంగాణ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, ఇతర నాయకులు హాజరౌతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, అధ్యక్షులు కొండమీది రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరనఎస్ ఎమ్మార్పీఎస్ సంస్థాగత కమిటీ నియామకం

*ఆత్మకూర్ఎస్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*



ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జి బుజ్జ సైదులు మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని నిమ్మికల్లు గ్రామంలో నిర్వహించారు. వర్గీకరణ కోసం ప్రతి మాదిగ ఉద్యమం చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల నూతన కమిటీని ఎంపిక చేశారు. సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మండల ఎమ్మార్పిఎస్ కన్వీనర్‌గా మేడి కృష్ణ, కో కన్వీనర్‌లుగా తిప్పరి గంగరాజు నవిల భద్రయ్య బుల్లెపాక మహేష్, వీరమల్ల నవీన్, ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎసన జిల్లా నాయకులు ములకలపల్లి రవి మాదిగ, రాము, కార్తీక్, భూమయ్య, బిక్షం, మల్లయ్య, లింగయ్య, చిన్ని, మల్లయ్య, చంద్రయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్‌రెడ్డి మృతికి సంతాపం తెలిపిన నాయకులు

*ఆత్మకూర్ఎస్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*



పాత సూర్యాపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఫకీర్ వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృత దేహానికి మంగళవారం మంత్రి జగదీష్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావులు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి సంతాపం తెలిపారు. వారి వెంట టీఆర్ఎస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తూడి నంసింహారావు, బత్తుల ప్రసాద్, పగడాల ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## పేద ప్రజల భూమి దక్కేవరకు బిఎస్‌పి అండ

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని రామాపురంలో పేద ప్రజల భూమి వారికి దక్కేవరకు అండగా ఉండి పోరాడతామని బహుజన సమాజ్‌పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేశగాని సాంబశివగౌడ్ అన్నారు. ప్రభుత్వం 358 సర్వేనెం.లలో మూడు సబ్ డివిజన్లలో 7.25 ఎకరాల భూసేకరణ చేసి పట్టాదారులకు 1985 -86 సంవత్స రంలోపట్టాదారులకు డబ్బు చెల్లించి రికార్డు చేసినప ్పటికీ అధికారులు పహాణిలో ఇంటి స్థలాల విస్తీర్ణం పూర్తిగా నమోదు చేయకపోవడం వలన కబ్జాకు గురైందని, ఆ స్థలం దక్కేంత వరకు పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్, నియోజకవర్గ ఇంఛార్జ్ వల్లగాని సుబ్బుగౌడ్, నియోజకవర్గ కోశాధికారి సయ ్యద్ హుస్సేన్, మండల కన్వీనర్ వాసా కరుణాకర్, వాసా పల్లయ్య, హనుమానాయక్, నన్నెపంగు శ్రీను, మద్దూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ గాయత్రి యజ్ఞం



*నార్క ట్‌పల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ ప్రస్నాంజనేయస్వామి దేవాలయంలో ఆలయ ప్రధానార్చకులు గుండెపూడి జానకిరామశర్మ ఆధ్వర్యంలో హనుమాన్ మాల ధరుల భాగస్వామ్యంతో శ్రీ హనుమాన్ గాయత్రి యజ్ఞం ఘనంగా నిర వ్రహింయబడినది.నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి హక్షమమహోత్స వానికి ముఖ్య అతిధిగా హాజరయి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఆయన వెంట ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్, అమ్మనబోల్ సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డి,పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, పసునూరి దయాకర్, పుల్లెంల వెంకట్, సామ శాంతి రెడ్డి, అర్చకులు ఉత్తరపల్లి నరసి ంహచారి, గురుస్వాములు నాగరాజు, గుర్రం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం కుమ్మర అన్నదాన సత్రం ఉపకోశాధికారిగా రాధారపు భిక్షపతి

*నార్క ట్‌పల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అఖిల భారత శ్రీశైలం కుమ్మర శాలివాహన నిత్య అన్నదాన సత్రంలో జరిగిన ఎన్నికల్లో నార్కట్‌పల్లికి చెందిన విద్యావేత్త రాధారపు భిక్షపతి ఉప కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదిహేనేళ్ళుగా శ్రీశైలంలోని నిత్యాన్నదాన సత్రం కార్యవర్గంలో వివిధ పదవులలో పనిచేసిన తనపై నమ్మకం ఉంచి తనకు ఇంతటి బాధ్యతతో కూడిన పదవిని అప్పగించినందుకు తన ఎన్నికకు సహకరించినందుకు సత్రం అధ్యక్షులు బండారు భిక్షపతి, తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత్ రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజ్‌గిరి దయానంద్, ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.సత్రం అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహకారాన్ని అందజేస్తానని ఆయన అన్నారు.భిక్షపతి ఎన్నికపట్ల పట్టణ కుమ్మసంఘం సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మట్టంపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ని ర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట ్టపల్లిరావు, కార్య నిర్వహణ అధి కారి సిరికొండ నవీన్, అర్చకులు రామా చార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు : జూలకంటి

*నల్లగొండ టౌన్, ప్రభాతవార్త*

దేశంలో ప్రతిపక్ష పార్టీలను బలహీనపరిచేందుకు బిజెపి కుట్ర చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోదీ నియంతృత్వ పాలన సాగిస్తున్నాడని, ఒకే దేశం కేరళలో ఒకే పార్టీ అధికారంలో ఉండాలనే లక్ష్యంతో కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. డబ్బులతో ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను కొనుగోలు చేసి ప్రభుత్వాలను పడగొట్టి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే కొన్ని రాష్ట్రాల్లో జరిగిన పరిణామాలు ఉదాహరణలుగా ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆస్తులను కార్పోరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తూ ప్రజలపై



భారాలు మోపుతున్నాడని, ప్రజల దృష్టి మరల్చడానికి మోదీ చేస్తున్నాడని విమర్శించారు. బిజెపికి వ్యతిరేకంగా దేశంలో బలమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ఆగడాలను అడ్డుకునేందుకు కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ సిద్దంగా ఉంటుందన్నారు. బిజెపికి వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి పార్టీ పోరాడుతుందని, అందుకే ఆ పార్టీకి మద్దతు ఇచ్చామన్నారు. బిజెపిపై పోరాడినంత కాలం ఆ పార్టీతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కేరళలో వామపక్ష ప్రభుతాన్ని కూల్చేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని తానే అక్కడ ప్రభుత్వం వారికి అవకాశం ఇవ్వకుండా ప్రజా సంక్షేమం కోసం పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. పత్తి పంటకు కేంద్ర ప్రభుత్వం అన్ని పంటల మాదిరిగానే క్వింటాకు రూ. 10 వేలు మద్దతు ధర ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 29న ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు కేరళ ముఖ్యమంత్రి విజయన్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నందున వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బీకార్ మల్లేష్, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, మహ్మద్ హాసం, సిహెచ్. లక్ష్మీనారాయణతో పాటు మండల కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోండి



*మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ రోడ్డు ఆక్రమణను అడ్డుకోవాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం వేములపల్లి మండల అధ్యక్షులు పల్లా వెంకటయ్య కోరారు. ఈ మేరకు మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో అధికారి రాధకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శెట్టిపాలెం గ్రామం నుండి యాద్గార్‌పల్లి మీదుగా మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్‌యార్డు వరకు రోడ్డు ఉందన్నారు. ఈ రోడ్డు మీదుగా వేములపల్లి మండల ప్రజలు ప్రతి మంగళ, శనివారాల్లో వ్యవసాయ మార్కెట్లో జరిగే సంతకు రాకపోకలు సాగిస్తారని, వ్యవసాయ సీజనలో ధాన్యం మిల్లులకు తరలించుకుంటారని పేర్కొన్నారు. బహుళ ప్రయోజనం ఉన్న రోడ్డు ఆక్రమణలు అడ్డుకున్న బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలగాని వెంకటేష్‌గౌడ్, సైదులు, సైదానాయక్, విజయ్‌లున్నారు.

# అంగన్‌వాడీలకు అద్దె భారాలు -ఐదు నెలలుగా అందని కిరాయిలు

### స్వంత డబ్బులు చెల్లిస్తున్నామంటున్న అంగన్‌వాడీ టీచర్లు

*నల్లగొండ టౌన్, ప్రభాతవార్త*

భవిష్యత్ ఉజ్వలంగా ఉండడానికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నారు. చిన్నారుల భవితకు బాటలు వేస్తున్న వాటి నిర్వహణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ద తీసుకోవడం లేదు. జిల్లాలో 40 శాతం అద్దె గదుల్లోనే ఇబ్బందుల మధ్య నడుస్తున్నాయి. పథకాలు సమర్ధంగా అమలు కావాలంటే తగిన వసతులుండాలి. ఏళ్ల తరబడి మౌళిక సదుపాయాలు కల్పించడం లేదు. దీంతో శిశు వికాసానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయి. గత ఐదు నెలల నుండి ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లకు అద్దె బకాయిలను విడుదల చేయకపోవడంతో తమ స్వంత డబ్బులను అద్దె భవనాల యజమానులకు చెల్లిస్తున్నామని పలువురు అంగన్‌వాడీ టీచర్లు పేర్కొంటున్నారు. జిల్లాలోని 2093 అంగన్‌వాడీ కేంద్రాలకు నిత్యం దాదాపు వేలాది మంది చిన్నారులు వెళ్తున్నారు. కేంద్రాల్లో 40 శాతం మేర అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. గతంలో దీనికి రెట్టింపు సంఖ్యలో అద్దె భవనాల్లోనే ఉండేవి. ప్రాథమిక పాఠశాలలో అనుసంధానం చేయడంతో చాలా వరకు కేంద్రాలను అక్కడి నుండి తరలించి కొనసాగిస్తున్నారు. పాఠశాలల్లో, సొంత భవనాల్లో



నడుస్తున్న వాటికి కొంత మేర సౌకర్యాలున్నాయి. జిల్లాలోని 2093 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక పాఠశాల ఆవరణ, స్వంత భవనాల్లో 1253 ఉన్నాయి. 769 అద్దె అంగన్‌వాడీ భవనాలలో కొనసాగుతున్నాయి. అంగన్‌వాడీలకు జిల్లాలో సొంతంగా కేవలం 71 భవనాలు మాత్రమే ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రం అద్దె రే. 750, పట్టణ ప్రాంతాల్లో రూ. 3 వేల వరకు చెల్లిస్తున్నారు. అక్కడా కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కరోనా ప్రభావంతో చిన్నారుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించాల్సి వస్తుంది.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్వహణ లేకపోవడంతో ఒకటి, రెండు అక్కడే కానిస్తున్నారు. దీంతో అపరిశుభ్రత వాతావరణం ఏర్పడుతుంది. ఈగలు, దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. దీనికి తోడు చాలా కేంద్రాల్లో పంపకాలూ లేవు. మిషన్ భగీరథ పైపులైన్లు వేసినా చాలాచోట్ల శుద్ధి నీరు రావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక పోషన్ అభియాన్ పేరిట కార్యక్రమాలు చేపడుతున్నా పౌష్టికాహారం సకాలంలో కేంద్రాలకు అందడం లేదని పలువురు అంటున్నారు. కేంద్రాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తుండడంతో ప్రతి జిల్లాకు కొన్ని కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదనలు కోరింది. దీంతో జిల్లాల నుండి సంబంధిత పాఠశాలల ఆవరణల్లో స్థలం కేటాయించి కొత్త భవన నిర్మాణాలకు నిధుల మంజూరుకు గాను ప్రతిపాదనలు పంపారు.

**మౌలిక సదుపాయలు కల్పించేందుకు కృషి: సుభద్ర, ఐసిడిఎస్ పిడి**



అంగన్ వాడీ కేంద్రాలు కొన్నిచోట్ల అద్దె భవనాల్లో నిర్వహించాల్సి వస్తుంది. చిన్నారులకు మౌళిక సదుపాయాలకు కల్పనకు కృషి చేస్తున్నాం. ప్రభుత్వ నిబంధనల మేరకు పాఠశాల ఆవరణల్లోనే ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కొత్త భవనాల కోసం ప్రతిపాదనలు పంపించాం. అంగన్‌వాడీల అద్దెల బకాయిల విషయంపై డైరెక్టరేట్ ఆఫ్ చిల్డ్రన్ వెల్ఫేర్‌కు ప్రతిపాదనలు పంపించాం.



## దివ్యాంగుడికి ట్రైసైకిల్ ఇప్పించిన ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 27:*

తిరుమలగిరి మండలం, తెట్టెకుంట గ్రామానికి చెందిన కొత్త వెంకటయ్య అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఎమ్మెల్యే నోముల భగత్ సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే ట్రైసైకిల్‌ను ఇప్పించారు. ఈసందర్భంగా మంగళవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దివ్యాంగుడు వెంకటయ్యకు ట్రైసైకిల్‌ను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు పిడిగం నాగయ్య,



కూరాకుల వెంకటేశ్వర్లు, సర్పంచ్ గుండెబోయిన లింగయ్య, ధన్‌సింగ్, దూప్‌సింగ్, మెగావత్ హనుమనాయక్, కమలాకర్, పాల్గొన్నారు.

## తప్పుల తడక ధరణిని రద్దు చేయాలి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

రాష్ట్రంలో నెలకొన్న రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో పంపిణీ చేయాలని, రైతులకు ఉచితంగా ఎరువులు పంపిణీ చేయాలని, తప్పుల తడకగా ఉన్న ధరణిని వెంటనే రద్దు చేయాలన్నారు. వ్యవసాయ పనిముట్లను రాయితీపై పంపిణీ చేయాలన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, సాధినేని శ్రీనివాస్, బండారు ప్రసాద్, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తమిళనాడు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా గోపాల్

*శాలిగౌరారం, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లాలోని శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఐఎస్ కూతాటి గోపాల్ తమిళనాడు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పదోన్నతి పొందారు. 1992 ఐఎస్ బ్యాచ్‌కు చెందిన గోపాల్ ప్రస్తుతం

## జీ20 శిఖరాగ్ర సమావేశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

విశ్వవిద్యాలయాల కులపతి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్‌రాజ్ సూచనల మేరకు జీ 20కు నాయకత్వం వహించనున్న భారతదేశం వసుదైక కుటుంబాన్ని ఆవిష్కరించనున్న సందర్భంగా మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. మొదటగా కళాశాల స్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విశ్వవిద్యాలయ స్థాయిలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో రాజ్‌భవన్‌లో జరగనున్న పోటీల్లో మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంపుతో పాటు వారి వ్యక్తీకరణ, నాయకత్వ లక్షణాలు పెంపునకు ఉపయోగపడతాయని వైస్ ఛాన్సలర్ చొల్లేటి గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. వక్తృత్వ పోటీల్లో విష్ణు, విఘ్నేష్, ఇందు, భూమిక, రవిలు గెలుపొందగా వ్యాసరచనలో స్పందన రేఖ, మేకల పల్లవి, గీతాంజలి, భరత్‌తేజ, వనజ, జీవన్, జానీభాషలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మల్ల మధు, రామచంద్రుడు, దశరథరెడ్డి, అనితకుమారి, శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలుపరచాలి

*మునుగోడు, డిసెంబర్ 27 ప్రభాతవార్త*



ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలుపరచాలని సిపిఐ మండల పార్టీ కార్యదర్శి చాపల శ్రీను అన్నారు. మంగళవారం చొల్లేడు గ్రామంలో సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్‌లో జెండా ఎగురవేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించబడి 98 వసంతాలు జరుపుకుంటుందన్నారు. ఎంతో మంది త్యాగాలతో ఎరుపు ఎక్కిన ఎర్ర జెండాను వాడవాడలా ఎగిరివేయాలని కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్ శక్తులు ఆదాయం అంబానీలకు చౌకబారుగా కట్టబెడుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఇళ్లు లేని నిరుపేదలకు రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వెంకన్న, బైరుగొండ వెంకన్న,న వార్డు సభ్యులు వీరయ్య, ఉడుగుండ్ల కృష్ణ, యాదయ్య, గూడెం వెంకన్న, ఎఐవైఎఫ్ నాయకులు పగిలి రమేష్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల మౌలిక సదుపాయాలకు కృషి : భాస్కర్‌రావు

*మిర్యాలగూడ రూరల్, ప్రభాతవార్త*

నియోజకవర్గంలో అన్ని గ్రామపంచాయతీలలో మౌలిక సదుపాయాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ మండలంలోని సామ్యగానితండాకు రూ.68లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు పనులు, శ్రీనివాస్‌నగర్ గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అంతర్గత రోడ్ల



నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపనచేశారు. అనంతరం అయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామాలాభివృద్ధికి అధిక నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, సర్పంచులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), ధనావత్ సైదానాయక్, ఎంపిటిసి ఇస్లావత్ సుజాతబాలు నాయక్, నాయకులు చిట్టిబాబు, ఏడుకొండల్,

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని కళ్యాణ ఉత్సవం



*మేళ్ళచెరువు డిసెంబర్ 27 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా శ్రీవెంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విశ్వక్సేనారాధన, మాంగల్యధారణ, తలంబ్రాలు, మంగళనీరాజనములు, హారతులు, భజనలు, పల్లకీసేవలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరిగిరినాధుని నర్సింహాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిమెంట్ రహదారి నాణ్యతను పరిశీలించిన ఎస్ఈ



*మిర్యాలగూడ అర్బన్,డిసెంబర్ 27 ప్రభాతవార్త*

పట్టణంలో టియుఎఫ్ఐడిసి నిధులతో చేపడుతున్న సిమెంట్ రహదారుల నిర్మాణ పనులను మంగళవారం ప్రజారోగ్యశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కందుకూరి వెంకటేశ్వర్లు పరిశీలించారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో చిల్లాపురం అడ్డ రోడ్డు నుంచి రైల్వే క్వార్టర్ల వరకు రూ.20లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రహదారి నాణ్యతను అయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. 50 ఏళ్ల మన్నిక కలిగి ఉండేలా సిమెంట్ రహదారులు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అయన వెంట డివిజన్ ఇంజనీర్ సాయిలక్ష్మి, ఎఈ సల్మాన్, శ్రీకాంత్, రవిలున్నారు.

## సిఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరం: ఎమ్మెల్యే



*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 27 ప్రభాతవార్త*

కార్పోరేట్ వైద్యం కోసం సిఎం కెసిఆర్ అందిస్తున్న గొప్ప వరం సిఎంఆర్ఎఫ్ పథకం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి అయన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 41 మందికి రూ.21లక్షల 5వేల విలువ గల చెక్కులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపిలు నూకల

## నియోజకవర్గ పాఠశాలల అభివృద్ధికి రూ.40కోట్ల నిధులు: ఎమ్మెల్యే



*మిర్యాలగూడ రూరల్,డిసెంబర్ 27 ప్రభాతవార్త*

నియోజకవర్గంలో 70 పాఠశాలలు పునరుద్ధరణకు రూ.40 కోట్ల 68లక్షల నిధులు మంజూరయ్యాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. మన ఊరు-మనబడి పథకం కింద మంగళవారం పట్టణ పరిధిలో మెయిన్‌బజార్, గాంధీనగర్, నందిపాడ్ పాఠశాలల్లో అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో డిజిటల్ తరగతులు, విద్యుత్, మంచినీరు, ఫర్నీచర్, ప్రహరీగోడలు, వంట గది, మరుగుదొడ్లు వంటి అన్ని సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రోస్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, కౌన్సిలర్లు ఇందిరాగోవింద్‌రెడ్డి, ఉబ్బపల్లి వెంకటమ్మ, నాయకులు సోములు, నాగార్జునాచారి, మగ్ధూంపాషా, చిట్టిబాబు, పెద్ది శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధికి సహకారాన్ని అందిస్తా



*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 27 ప్రభాతవార్త*

ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ఎన్ఆర్‌ల దాతలు తమవంతు సహాయ సహకారం అందించాలని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ అన్నారు. రూ.25లక్షల సొమ్ముతో కళాశాల ప్రహరీగోడ నిర్మించిన దాత ఎన్ఆర్ఐ డాక్టర్ బండా వెంకటరమణారెడ్డి మంగళవారం కళాశాలను సందర్శించగా ఘన స్వాగతం పలికారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన వెంకటరమణారెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి భవిష్యత్‌లో తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిర్ర విజయలక్ష్మి, బండ రాఘవరెడ్డి, బండా అర్చన, మాజీ ప్రిన్సిపల్ ప్రభాకర్‌రావు, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బిక్షమయ్యగౌడ్, రాంరెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనుముల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 27ః*

అనుముల మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం హాలియా మున్సిపాలిటీలోని శ్రీలక్ష్మినర్సింహాగార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, s కుందూరు జైవీర్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా హాలియా ప్రధాన సెంటర్‌లో జెండా అవిష్కరన చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన, విద్యార్థి సంఘం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## ఏకకాలంలో రుణమాఫీ చేయాలి



*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేయాలని బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి డిమాండ్ చేశారు. మంగళవాం పట్టణ బిజెపి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించాలంటూ స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలి, ఉచిత ఎరువుల హామీని అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి పసల్ బీమా యోజన పథకం రాష్ట్రంలో కూడా అమలు చేయాలని, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించి వారికి కూడా రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలు చేయాలని, రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయానికి సంబంధించిన పరికరాలను రైతులకు సబ్సిడిలో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకటేశ్వర్లు, కుందూరు కోటిరెడ్డి, దుండిగాల యల్లయ్య, గుండా గోపి, వల్లపుదాసు గోపీనాధ్, గంధం సతీష్,చింతలపూడి ఉమామహేశ్వరరావు, మంద వెంకటేశ్వర్లు, చిత్తలూరి సోమయ్య, యల్లావుల సోమరాజు, కుర్ర గోపాల్, పులి నరసింహ, బాణోతు బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు చైర్మన్‌ను సన్మానించిన నర్సింహారావు



*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త*

దక్షిణాది రాష్ట్రాలలో అతిపెద్ద రెండవ జాతరగా గుర్తింపు పొందిన లింగమంతుల దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా రెండవసారి నియమితులైన కోడి సైదులుయాదవ్‌ను మంగళవారం జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు పొల్లా నర్సింహారావుయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం పొల్లా నర్సింహారావు మాట్లాడుతూ ట్రస్ట్ చైర్మన్ కోడి సైదులు, మంత్రి జగదీష్‌రెడ్డి సహాయ సహకారాలతో ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు మర్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పార్ధనబోయిన విజయ్‌కుమార్, బారి అశోక్, కోడి శ్రీనివాస్, ఆకుల శ్రీశైలం, మున్న కృష్ణయ్య, ముంతబోయిన సందయ్య తదితరులు పాల్గొన్నారు.

## 30న అర్చక పరీక్ష విధానంపై అవగాహన సదస్సు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో జనవరి 6, 7 తేదీలలో నిర్వహించే అర్చకపరీక్ష విధానంపై ఈనెల 30న హైద్రాబాద్‌లోని కాచిగూడ తుల్జాభవన్‌లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నంబొట్ల ఫణికుమార్‌శర్మ మంగళవారం తెలిపారు. వైదిక స్మార్త, శైవ, పాంచరాత్ర, వైఖానస తదితర ఆగమశాస్త్ర పండితులచే అర్చక పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త*

వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాలను పశువుల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధశాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలంలోని బూర్గులతండాలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని జడ్‌పిటిసి రాపోలు నర్సయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 43 పశువులకు గర్భకోశ సమస్యలను గుర్తించి చికిత్స చేసినట్లు తెలిపారు. 25 దూడలకు నట్టల మందు తాపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు రవినాయక్, శ్రీనివాసరెడ్డి, నాగేంద్ర, శ్రీకాంత్, నేరేడుచర్ల ఏడి శంకర్‌రావు, సిబ్బంది స్వప్న, భాస్కర్,నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**నెల్లికుదురు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

పాఠశాలల్లో మన ఊరు మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఓ శేషాద్రి సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి ప్రాథమికోన్నత పాఠశాలతోపాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహిస్తున్న మన ఊరు మన బడి అభివృద్ధి పనుల పురోభివృద్ధిని ఎంపిడిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండల వ్యాప్తంగా 22 పాఠశాలల్లో మొదటి విడత మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎంపికైయ్యాయని, మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, ధర్మతండా ప్రాథమికోన్నత పాఠశాల మన ఊరు మన బడి ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైనందున వాటిలో అభివృద్ధి పనులు అతివేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఈ పాఠశాలల్లో మన ఊరు మన బడి పనులు జనవరి 23 మొదటివారం వరకు 100శాతం పూర్తి చేసి,ప్రారంభ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయా పాఠశాలల ఎచ్ఎంలు రాంమోహన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ఎంఐఎస్ మండల కోఆర్డీనేటర్ మస్కపురి సుధాకర్, ఉపాధ్యాయులు తదితరుతు పాల్గొన్నారు.



## రేవంత్ పాదయాత్రలో అవకాశం కల్పించండి

**నెల్లికుదురు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

తెలంగాణ పిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్‌రెడ్డి జనవరి 26నుండి చేపట్టబోతున్న పాదయాత్రలో పాల్గొనడానికి తమకు అవకాశం కల్పించాలని పిపిసి వర్కింగ్ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌కు వినతి పత్రం అందచేసినట్లు మండలంలోని నైనాల ఎంపిటీసీ, రాష్ట్ర ఎంపిటీసీ సంఘం ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్రంలో పాలక పార్టీల పాలనతో విసిగిపోయిన ప్రజలు ప్రత్యమ్నాయ పార్టీలకోసం ఎదురుచూస్తున్నారని, ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ, కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేయడానికి ప్రజల్లోకి ప్రత్యక్షంగా పాదయాత్రతో రేవంత్‌రెడ్డి పోవడం పార్టీకి శుభపరిణామం అన్నారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రతో కాంగ్రెస్‌పార్టీకి పునర్వైభవం రానుందన్నారు. పార్టీ భలోపేతం కోసం చేస్తున్న పాదయాత్రలో తనవంతు కర్తవ్యం నిర్వర్తించడానికి తమకు అనుమతి ఇవ్వాలని కోరిన నేపద్యంలో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు



## మండల కేంద్రంలో పశువైద్యశాల నిర్మించాలి

**నర్సింహులపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో పశువైద్యశాలను నిర్మించాలని కెవిపిఎస్ పోరాట సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కురుంది సురేష్, మందుల యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ....మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాల క్రింద నిర్మించినటువంటి పశువైద్యశాల ప్రస్తుతం శిథిలావస్తకు చేరుకోవడంతో నిరుపయోగంగా ఉందన్నారు. పశువైద్యశాలలో పశువులకు ఆదునిక వైద్యం అందించాలంటే సరైన పరికరాలు లేక ఇబ్బందిగా ఉంటుందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి నూతన భవనంతోపాటు అన్ని రకాల వైద్యపరికరాలు అందుబాటులో ఉంచి రైతుల పశుసంపదకు ఏలాంటి ఇబ్బందులు గురికాకుండా చూడాలన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**నర్సింహులపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని స్థానిక ఉప సర్పంచ్ కర్ల నాగన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ....విద్యార్థులకు సన్నబియ్యంతోపాటు పౌష్టిక ఆహారంలో బాగంగా గుడ్లను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యతతో కూడిన విలువలతో కైడిన విద్యను అందిస్తున్నందున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకుని, ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ఎచ్ఎం బిక్షం, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతిచెందిన గిరిజన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**గార్ల, డిసెంబర్27 ప్రభాతవార్త:**

లక్షల పెట్టుబడి పెట్టి పండించిన పంట సరిగా చేతికందకపోవడంతో చేసిన అప్పులు తీరవని మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న మండల పరిధి నగరం గ్రామానికి చెందిన సిద్దబోయిన సత్యనారాయణ కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందించి ఆదుకోవాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ మహిళా నాయకురాలు గుండెబోయిన నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి, కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి ఆదైర్యపడవద్దని మనోధైర్యం అందించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు 4లక్షలు అప్పుగా తెచ్చి పెట్టుబడిపెట్టి మిర్చి, మొక్కజొన్న పండించగా సరియైన పంటదిగుబడి రాక నష్టం వాటిల్లిందని, తెచ్చిన అప్పులు తీర్చలేనని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని సూచించారు. తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పంటభీమా రద్దుచేయమే కాక బ్యాంకు రుణాలు ఇవ్వకపోవడంతో అధికవడ్డికి తెచ్చి వడ్డీలు కడుతు అప్పుతీర్చలేక ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటు ఆత్మహత్యలు చేసుకొనే దుస్థితి దాపురిస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యురాలు చొరవచూపి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేటట్లు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిద్దబోయిన సీతారాములు, సిద్దబోయిన బాబురావు, సిద్దబోయిన ఎర్రయ్య, మంకిడి బుచ్చిరాములు, తదితరులున్నారు.

## ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

**గార్ల, డిసెంబర్27 ప్రభాతవార్త:**




ఈనెల29న ఖమ్మం పట్టణంలో ఈనెల29న నిర్వహించ తలపెట్టిన వ్యవసాయ కార్మికసంఘం బహిరంగసభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, వ్య.కా.స జిల్లా నాయకులు మండా రాజన్న,లు కోరారు. మంగళవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో అలవాల సత్యవతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని రక్షించడానికి, వ్యవసాయ కార్మికులకు రోజువారి వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వాలపై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ వ్య.కా.స మహాసభలకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ఖమ్మం మాజి పార్లమెంటు సభ్యులు తమ్మినేని వీరభద్రం, వ్యకాస జాతీయ కార్యదర్శి బి.వెంకట్ హాజరుకానున్నారని తెలిపారు. అధికసంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, వ్యకాస, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు గిరిప్రసాద్, వెంకటేశ్వర్లు, గోవిందు, చింత ఎల్లయ్య, నాగమణి, సత్యం, బాగం లోకేశ్వరావు, మౌలానా, అలవాల రామకృష్ణ, కొండయ్య, కె.రామకృష్ణ, వి.కొండయ్య, రేకంశ్రీను, మల్లయ్య, తదితరులున్నారు.

## రాష్ట్రపతి చేతులమీదుగా నేడు ఏకలవ్యమోడల్ స్కూల్ ప్రారంబోత్సం

**బయ్యారం డిసెంబరు 27 ప్రభాతవార్త:**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈనెల 28న (బుధవారం) మండలంలోని నామాలపాడు లో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నూతన భవన సముదాయంను ప్రారంబిస్తారు



.ఉదయం 10గంటల 30నిమిషాలకు భద్రాచలం నుండి మండలంలోని నామాలపాడులోని ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంబోత్సవాన్ని పర్చువల్ (అన్‌లైన్‌ద్వారా) ప్రారంబిస్తారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లాకలెక్టర్ తదితర అదికారులు ప్రజాప్రతినిదులుపాల్గొంటారు.

## ఎమ్మెల్యేను కలిసిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మరిపెడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

ఇటీవల హైద్రాబాద్‌లో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకొని తన స్వగ్రామమైన చిన్నగూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామానికి విచ్చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌ను జిల్లా కలెక్టర్ కె. శశాంక మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ పూలబొకే అందించారు.



## రక్తదానం చేయండి-ప్రాణదాతలు కండి

**మట్టంపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త**

ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని నాగార్జున సిమెంట్ పరిశ్రమ సీనియర్ ప్రెసిడెంట్ ఎస్.చక్రధర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎన్‌సిఎల్ పరిశ్రమ వైద్యశాలలో పరిశ్రమ, రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో అనేక మంది పరిశ్రమ ఉద్యోగులు, యువకులు రక్తదానం చేశారు. శిబిరంలో 100 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, నల్లగొండ ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు ఈ రక్తాన్ని అందజేయనున్నట్లు పరిశ్రమ డా.జి.శ్రీహరిరావు తెలిపారు. 2008 నుండి ఇప్పటి వరకు సుమారు 13 00 యూనిట్ల రక్తాన్ని రక్తదాన శిబిరాల ద్వారా సేకరించి వివిధ ప్రభుత్వ వైద్యశాలలకు అందజేయడం జరిగింద ని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డ్స్ వైస్ ప్రెసిడెంట్ రఘువర్మ, జిఎంహెచ్ఆర్ ఇంఛార్జ్ సతీష్, డిజి ఎం దస్తగిరిరెడ్డి, యూనియన్ నాయకులు కేశవరాజు, శ్రీనివాసరాజు, శ్రీనివాసాచార్యులు, నల్లగొండ ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు విజయ్, ప్రవీణ్, కోటా ప్రశాంత్, డా.పి.అనూష తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో ఫ్యాన్ల చోరీ

**నూతనకల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని శిల్పకుంట్ల రోడ్డు వద్ద ఉన్న రైతు వేదికలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు 15 ఫ్యాన్లను దొంగిలించినట్లు ఆదివారం మండల వ్యవసాయ అధికారి మురళి జానయ్య తెలిపారాఉ. వారు తెలిపిన వివరాల ప్రకారం రాత్రిఇ ఎవరు చూడని సమయంలో తలుపులను పలగొట్టి చోరీ చేసినట్లు తెలిపారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు పౌష్టికాహారం

**నల్లగొండ కల్చరల్,27డిసెంబర్,ప్రభాతవార్త:**



గుత్తా మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 16వ రోజైన మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకలఅభినవ్ స్టేడియంలో దేహదారుడ్య పరీక్షలకు హాజరవుతున్న దాదాపు 13వందలమంది ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు పౌష్టికాహారం కోసం టాటాగ్లూకోస్,బిస్కట్స్, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, మాజి మున్సిపల్ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్, రిటైర్డ్ వార్డెన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పాదూరి ఇంద్రసేన రెడ్డి,వెంకన్న, పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితురాలికి ఆర్థిక సహాయం

**నకిరేకల్,27డిసెంబర్,ప్రభాతవార్త:**



నకిరేకల్ 1వ వార్డు వడ్డరి గూడెంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సంపంగి లింగమ్మ కిడ్నీ సంబందిత వ్యాదితో బాధ పడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని స్థితి ఉండటంతో మంగళవారం టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్ హైద్రాబాద్ నిబ్స్ ఆసుపత్రికి వెళ్లడానికి ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండ శంకర్‌గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దం విజయ్, ఎండి.యూసుఫ్, రియాజ్ ఖాన్, గిరి , సంపంగి ఎల్లయ్య, లక్ష్మయ్య, బుక్కులు, ముద్దం వెంకన్న, ముద్దం శ్రీను, పందిరి సతీష్ , తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలని కేటీఆర్‌కు వినతి

### ఒప్పందం ప్రకారం చైర్మన్ పదవి హనుమంతు వెంకటేష్‌గౌడ్‌కు ఇవ్వాలని మంత్రి ఎమ్మెల్యేకు సూచన

**దేవరకొండ, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

2020 దేవరకొండ పురపాలక సంఘం ఎన్నికల్లో చైర్మన్ పదవికి ఇద్దరు కౌన్సిలర్లు హనుమంతు వెంకటేష్‌గౌడ్, అల్లంపల్లి నరసింహా పోటీపడ్డారు. తమకే పదవి కట్టబెట్టాలని ఇద్దరు ఎక్కడ కూడా తగ్గలేదు, పంచాయితీ టీఆర్ఎస్ పార్టీ పెద్దలు ఇద్దరిని ఒప్పించే ప్రయత్నం చేశారు. అయినా వినకపోవడంతో బాద్యతలు చేపట్టేలా ఒప్పందం కుదుర్చారు. ముందుగా అల్లంపల్లి నరసింహా, ఆ తర్వాత హనుమంతు వెంకటేష గౌడ్ కొనసాగుతారని పార్టీన పెద్దలు సర్ది చెప్పిన విషయం దేవరకొండ ప్రజలందరికీ విధితమే, ఇప్పటికీ అల్లంపల్లి నరసింహా రెండున్నరేళ్ల పదవి కాలం పూర్తి అయి 5 నెలలు కావస్తున్న చైర్ పర్సన్ పదవికి సంబంధించిన ఒప్పందాన్ని గౌరవించక పోవడంతో పంచాయితీ తిరిగి మొదలవడంతో మంగళవారం హైదరాబాద్‌లోని పురపాలక శాఖ మంత్రి కేసీఆర్‌ను కలిసి ఒప్పందం ప్రకారం దేవరకొండ మున్సిపల్ చైర్



పర్సన్‌గా అవకాశం కల్పించాలని దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు టీఆర్ఎస్ 9వ వార్డు కౌన్సిలర్ హనుమంతు వెంకటేశ్ గౌడ్ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, దేవరకొండ పిఎసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పున్న వెంకటేశ్వర్లుతో కలిసి మంత్రి కేటీఆర్‌ను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఇరువురి మున్సిపల్ చైర్ పర్సన్ ఒప్పందంపై మంత్రి కేటీఆర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లడంతో స్పందించిన మంత్రి పార్టీనట అధిస్టానం నిర్ణయం మేరకేప నడుచుకుంటామని ఒప్పందం ప్రకారం అందరు కట్టుబడి ఉండాలని దేవరకొండ మున్సి పల్ చైర్ పర్సన్‌న పదవి హనుమంతు వెంకటేష్ గౌడ్‌కు తక్షణమే అవకాశం కల్పిచి అమలు చేయాలని మంత్రి కేటీఆర్ దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ కు సూచించినట్లు వెంకటేశ్‌గౌడ్ పేర్కొన్నారు.

# టియుడబ్ల్యూజె 143 అధ్యక్షులుగా జయశంకర్‌గౌడ్

**నల్లగొండ ప్రతినిధి,27డిజెంబర్, ప్రభాతవార్త:**

డియుడబ్ల్యూజె 143ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న గుండగోని జయశంకర్ గౌడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడుగా నియమిస్తూ ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా టియుడబ్ల్యూజె మహా సభలు యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించారు.జిల్లా నూతన కమిటిని ఈ సందర్భంగా ఎన్నుకోగా జయశంకర్ జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జయశంకర్ గతంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా అమూల్యమైన సేవలందించి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయడమే కాకుండా యూనియన్ బలోపేతానికి అహర్నిషలు శ్రమించారు.జయశంకర్ టియుడ్ల్యూజె అధ్యక్షుడిగా ఎఇన్నక కావడం పట్ల యూనియన్‌నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రెస్



అకాడమి చైర్మన్ అల్లం నారాయణ జయశంకర్‌కు అభినందనలు తెలిపారు. జర్నలిజంలో నైతిక విలువలను పెంపొం దించడంలో జయశంకర్ కృషి అభి నందనీయం అని , జర్నపలిస్టుల సంక్షేమానికి , యూనియన్ బలో పేతానికి ముందు ముందు శయశంకర్ గౌడ్ మరింత కృషి చేస్తారనే ఆశాభావాన్ని అల్లం నారాయణ ఈ సందర్భంగా వ్యక్తం చేశారు.

# బిటి రోడ్డు మరమత్తులకు నిధులు మంజూరు

### ..... ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్,27డిసెంబర్,ప్రభాతవార్త:**

నికరేకల్ నియోజకవర్గ పరిధిలోని పలు బిటి రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరు అయ్యాయనినకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నియోజక వర్గ పరిధిలోని పలు బిటి రోడ్ల మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపగా రోడ్లకు ఇటీవలే నిధులు మంజూరు అయ్యాయని ఆయన పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని నేషనల్ హైవే నుండి పనిపాకల వయా రోడ్డు వట్టిపర్తి మరమ్మత్తులకు 1.16కోట్లు, గుండ్రాంపల్లి నేషనల్ హైవే నుండి పేరేపల్లి వయా ఏపూరు రోడ్డు మరమ్మత్తులకు అదనంగా రూ. 1.84కోట్లు ,రామన్నపేట మండలంలోని రామన్నపేట,అమ్మనబోలు పిడబ్ల్యూరోడ్డు నుండి లక్ష్మాపురం రోడ్డు మమరమ్మత్తులకు రూ. 3.30 కోట్లు, చిట్యాల భువనగిరి నుండి జైకే సారం వయా సిరిపురం , వెల్లంకి రోడ్డు మరమ్మత్తులకు రూ.4.15 కోట్లు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. నిధులు కేటాయించినందుకు



ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, జగదీష్‌లకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఆల్‌ఇండియా లాయర్స్‌యూనియన్ జిల్లా నూతన కమిటి ఎన్నిక

**నల్లగొండ కల్చరల్,27డిసెంబర్,ప్రభాతవార్త:**



డిసెంబర్ 24న జరిగిన ఆల్‌ఇండియా లాయర్స్ యూనియన్ 10వ మహాసభలు నల్లగొండలోని యుటిఎఫ్ భవనంలో జరిగాయి. ఈ సందర్భంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టాలని, జిల్లా కోర్టులో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని,పత్రి జూనియర్ నాయవాదికి 5వేల రూపాయల ఉపకారవేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ న్యాయ వాదులు తీర్మాణాలు చేశారు. అధ్యక్షులుగా లింగంపల్లి అంజయ్య, ఉపాధ్యక్షులుగా పి, బ్రహ్మాచారి, కొండ యాదగిరిగౌడ్,ఎం. లెనిన్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా అనంతుల శంకరయ్య, సహకార్యదర్శులుగా డి. నర్సాజి, ఇబ్రహీం, కె. వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా తండు వెంకటేశ్వర్లు, సభ్యులుగా కెవి. రమణారావు, జాఫర్, ఎలిజబెత్, వంశికృష్ణ, స్వామినాద్, మల్లేష్, ఎం.సైదులు , కె. శ్రీనివాస్, ఎండి. అఫ్రాన్‌ఖాన్, ఎం. శ్రీనివాసులు లను ఎన్నుకున్నారు.

## దుప్పట్లు పంపిణీ

**ఆత్మకూర్ఎస్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నెమ్మికల్‌కు చెందిన కీశే ఏలే లింగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు ఏలే నారాయణ మంగళవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక శాలేము ప్రార్థనా మందిరంలో ఈ దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జలగం జేమ్స్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా రహదారులు

*మోతె, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

మండలంలోని విభలాపురం , కరక్కాయలగూడెం, ఉర్లుగొండ, సర్వారం, రాయికుంట తండాకు వెళ్లు ప్రధాన రహదారులు గుంతల మయంగా మారాయి. దీంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న అధికారులు చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రహదారులపై రైతులు గుంతలు తవ్వి పైపులను అమరుస్తున్న పట్టించుకోకపోవడంతో భారీ స్థాయిలో గుంతలుల ఏర్పడ్డాయి. ఉర్లుగొండ గ్రామ నుంచి ఆత్మకూర్ మండలంకు తరచూ వివిధ గ్రామాల నుంచి ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. ఇరు మండలాలకు ఈ రహదారి దగ్గరగా ఉండడంతో వేరే గత్యంతరం లేక తప్పని పరిస్థితిల్లో ప్రయాణించాల్సి వస్తుందని పలువురు వాహనదారులలు వాపోతున్నారరు. ఈ రహదారులలకు ఇరువైపున పొలాల నుంచి నీరు ప్రయాణిస్తున్నడంతో భారీ వాహనాలు, ఇసుక ట్రాక్టర్లు వెళ్లి గుంతలు ఏర్పడ్డాయి. ఇకనైనా అధికారులు స్పందించి తక్షణమే రహదారులకు మరమ్మతులు చేపట్టాలని రైతులకు అవగాహన కల్పించి రహదారులు తవ్వకుండ చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# రైతు రుణమాఫీ ఎందుకు చేస్తలేరు

*జనగాం డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

ఆలేరుటౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త: రైతు వ్యతిరేకి సీఎం కేసీఆర్ తీరుతో రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి మండిపడ్డారు. స్థానిక విలేకరితో ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగేండ్లు కావస్తున్న ఇంతవరకు రుణమాఫీ చేయడం లేదని, రాష్ట్రంలో ఎన్ని విపత్తులు సంబవించిన రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వడం లేదని, పక్క రాష్ట్ర రైతుల మీద ఉన్న ప్రేమ ఇక్కడి వారిపై ఎందుకు లేదని ప్రశ్నించారు. దరణితో రైతుల బతుకులను నాశనం చేసిందని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేశారని తీవ్రంగా మండిపడ్డారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలకుంట్ల లోకేష్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*సూర్యాపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకాన్ని యువత వినియోగించుకోవాలని, జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారు ఆర్థిక సహాయంగా పొందేందుకు గరిష్టంగా ప్రాజెక్టు వ్యయపరిమితి రూ. 50 లక్షలు, సేవారంగ పరిశ్రమలకు రూ. 20 లక్షలు ఈ పథకంలో 25 నుండి 35 శాతం వరకు సబ్సిడీని పొందవచ్చన్నారు. బ్యాంకర్లను ఎల్‌డిఎంను పెండింగ్‌లో ఉన్న పిఎంఇజిపి ధరఖాస్తులను త్వరగా మంజూరు చేయాలని ఆయన కోరారు. పిఎంఇజిపి జిల్లా ప్రాంతీయ అధికారి ఎస్. మంగ్యా పథకం యొక్క విధి విధానాలు,



గ్రామీణ, పట్టణ భేదం లేకుండా ఆన్‌లైన్ ధరఖాస్తు విధానం, కావాల్సిన పత్రాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటా: సర్పంచ్ పోరెడ్డి కోటిరెడ్డి

*మాడ్గులపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*



మాడ్గులపల్లి మండలం పోరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వీరబోయిన చిన్నసోమయ్య(60) గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ పోరెడ్డి కోటిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మంగళవారం నిర్వహించిన వీరబోయిన చిన్న సోమయ్య అంతిమ దహనసంస్కారాలకు హాజరైన బంధువులు, కుటుంబ సభ్యులకు అవసరమైన భోజన సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన పంచలింగం, సోమయ్య, గురువయ్య, మల్లయ్య, నాయకులు పోరెడ్డి వెంకట్‌రెడ్డి, దుర్గారెడ్డి, గవ్వ నర్సిరెడ్డి, పోరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

*కోదాడ రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త*



కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ 11వ వార్డులో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో గడ్డి వాము దగ్ధమైంది. వార్డు కౌన్సిలర్ నెమ్మాది బాబుకు చెందిన సుమారు రూ. 2.50 లక్షలు విలువ చేసే గడ్డి ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయింది. స్థానిక యువకులు స్పందించి ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చి చుట్టుపక్కల ఉన్న గడ్డిని మంటల నుండి కాపాడారు.

# అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దగోని అంజయ్యగౌడ్-ధనమ్మల కుమారుడు పెద్దగోని రమేష్‌గౌడ్-మౌనికల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ప్రదాన కార్యదర్శి చింతల సాయిలు, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ముత్యాల ప్రబాకర్‌రెడ్డి, పెద్దగోని రమేష్, మెండె మల్లేశం, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము, బోరెం శేఖర్‌రెడ్డి, డా॥సుమన్ కల్యాన్, మెండె మల్లేశం, స్రామాట్, బొద్దు రాజేందర్‌రెడ్డి, ఆలయ అర్చకులు ఓకాంశశాస్త్రి తదితరులున్నారు.



### బాలాజీ రామకృష్ణ దేవా ల య లో..

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శ ని వారం 43వ రోజు పాటిమీది ఆంజనేయ స్వామి దేవాలయ అధ్యక్షులు సందగళ్ల నాగరాజు -శిల్పలత, మంచికంటి శ్రీశైలంగుప్తా-మల్లీశ్వరీల దంపతుల కుమారుడు ఎన్‌ఆర్‌ఐ ప్రదీప్‌కుమార్‌గుప్తా-రాధల దంపతులు అయ్యప్ప బ క్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తోర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, చెరుకు అశోక్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, సుంకరి జంగయ్య, జోర్న నాగేష్, దేశగోని రాజు, ఐతగోని శ్రీను, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, అనిల్, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్, ఆలయ అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.



# అయ్యప్పస్వామి మండల మహోత్సవ ముగింపు ఉత్సవం

*భువనగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :*

హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో శభరినగర్‌లో 12వ మండల మహోత్సవ ముగింపు కార్యక్రమ ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నవాభిషేకం, అష్టాదశ కళశాభిషేకం, మహిషి సంహారం, వలిదేవసేన సమేత సుబ్రమణ్యస్వామివారి విషేషాభిషేకం, అయ్యప్పస్వామికి పుష్పాభిషేకం, పడిపూజ అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అల్లె శ్రీనివాస్ బ్రదర్స్, అల్లె బాల్ లింగం అల్లె అరుణ, అల్లె నరేష్ పుష్పలతలు పడిపూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించగా తన్నీరు శ్రీనివాస్ గురుస్వామి పుష్పాభిషేకం, జిల్లా రైస్‌మిల్ అసోసియేషన్ వారిచే అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోల శ్రీనివాస్, బచ్చు నరేందర్ ఆద్వర్యంలో భజనా కార్యక్రమాలు నిర్వహించగా పల్లకి సేవ, ఉదయాస్తమాన ముంగు పూజ, పవలింపు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బెలిదె వెంకటేశ్, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, మాజి అద్యక్షులు మంచాల ప్రభాకర్,



సభ్యులు చింత రవీందర్, అల్లె నరేష్, సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చీకటిమల్ల రాములు, పోల రాములు గుప్త, ఆకుల రమేష్, కిషన్‌జి, బింగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థీనీలు ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

మోటకొండూర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని జ్యోతిబా ఫూలె బిసి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థీనీలతో మాట్లాడుతూ పాఠశాలలో బోజానలు, మౌళిక వసతులు, వాష్‌రూంలు, నీటి సదుపాయం ఏవిధంగా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థీనీలతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలోని ఉపాద్యాయినీలు విద్యార్థీనీల పట్ల అశ్రద్ద చూపొద్దని, మెరుగైన విద్యాభోదన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పల్ల వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, పైళ్ల సత్యనారాయణరెడ్డి, అనీల్ కుమార్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, విద్యార్థీనీలు తదితరులు పాల్గొన్నారు.



విదులపట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు..

ఉద్యోగులు విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి అన్నారు. ఆమె మంగళవారం మండలకేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖి చేశారు. 24 గంటల వైద్యసేవాలు అందించాల్సిన ఉద్యోగులు ఎక్కడా అని, అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ప్రజలు ఎటు పోవాలని వైద్యులు అందుబాటులో లేకపోవడాన్ని డిఎంహెచ్‌ఓను ఫోన్‌లో సంప్రదించి మందలించారు. ప్రజలకు అందుబాటులో లేని వైద్యులకు తక్షణమే మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పల్ల వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, కోఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, టిఆర్ఎస్ నాయకులు పైళ్ల సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసి అంజిరెడ్డి, బైరోజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయం చేయాలి

*భువనగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :*

ఇటీవల తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ ద్వారా ఎస్ఐ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలలో ఏడు మార్కులు తప్పుగా ప్రచురించింది దీనిని సరిచేసి విద్యార్థులకు న్యాయం చేయాలని, హైకోర్టు తీర్పును తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని నిరసనగా యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో హైదరాబాద్‌లోని ఇంధిరాపార్క్ వద్ద సమరదీక్ష నిర్వంచారు. ఈ దీక్షలో యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలిమినేటి సరేష్, పుట్టి గిరీష్, ఎనగండ్ల సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల వినయ్, బత్తిని వరుణ్, బద్దం వాసుదేవరెడ్డి, మంగ కిరణ్, కొల్లూరి రాజు, దయ్యాల శ్రీశైలం, గడ్డం ప్రసాద్, ప్రవీణ్,




కొనతం నవీన్, బెజ్జ రవి, సాయి, ఉపెందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గుండాల, డిసెంబర్ 27 ప్రభాతవార్త :*

ఇటీవల గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో చనిపోయిన బొడిగె ఇంద్రయ్య కుటుంబానికి బీజెపి రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేయడానికి వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ముందుకురావడం హర్షనీయం అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మరాఠి బీరప్ప, యూత్ అధ్యక్షులు సాయి, నాయకులు మలిపెద్ది యాదిరెడ్డి, వంపు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూం ఇండ్ల ఎంపిక గ్రామ సభలు



*బీబీనగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :*

మండల కేంద్రంతో పాటు కొండమడుగు గ్రామంలో డబుల్ బెడ్ రూం లబ్దిదారుల ఎంపిక గ్రామ సభలను మంగళవారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి ఎర్కల సుధాకర్ గౌడ్, జెడ్పిటిసి గోలి ప్రణితా పింగల్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ప్రత్యేక అధికారి అన్నపూర్ణ, ఎంపిడిఓ శ్రీవాణి, తహశీల్దార్ అశోక్‌రెడ్డి, సర్పంచ్‌లు మల్లగారి బాగ్యలక్ష్మి శ్రీనివాస్, కడెం లతా రాజేష్‌బాబు, కోఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఉపసర్పంచ్‌లు దస్తగిరి, కృష్ణవేణి గోపాల్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*మోత్కూర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :*

మోత్కూర్ మున్సిపాలిటి పరిధిలోని కొండాపురం గ్రామంలో ఇటీవల మరణించిన బీసు నాగరాజు కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వెడ్డెపల్లి రవి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయం, రూ.7000 వంట సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో బిపిసిఎస్ మాజి డైరెక్టర్ మన్నె మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు బీసు రవి, మన్నె వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు కారుపోతుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి కిరణ్, బైరు సాయికుమార్, కాలనీవాసులు బీసు బాష, బాలగాని శ్రీనివాస్, బీసు సత్తయ్య, బీసు శ్రీనివాస్, గణగాని రాజయ్య, బీసు రాజయ్య, బీసు రాజు, బీసు రాము, బీసు అనీల్, బీసు కార్తీక్, బీసు చందు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుని తండ్రి మృతి

*మోత్కూర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :*

మునిసిపాలిటి కేంద్రంలోని నమస్తె తెలంగాణ పాత్రికేయులు గుంటి అయిలయ్య తండ్రి గుంటి రామనర్సయ్య(76) గుండెపోటుతో మంగళవారం



ఉదయం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మృతిచెందారు. వారి కుటుంబాన్ని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణరెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మోత్కూర్ మార్కెట్ కమిటిచైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కళ్యాణ్ చక్రవర్తి, రైతు సమన్వయ కమిటి కన్వీనర్ కొండా సోంమల్లు, మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు కోమటి మత్స్యగిరి, గజ్జి మల్లేశం, గజ్జి మల్లేశం, మల్లం అనిత, దబ్బెటి శైలజ, కట్ట ఇంద్రజ్యోతి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

*భువనగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :*



పబ్లిక్ హెల్త్ వర్కర్ పొట్ట ఎల్లయ్య మంగళవారం అనారోగ్య కారణాల వల్ల మృతిచెందగా మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డిలు ఎల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కదారి వినోద్‌కుమార్, కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రఘుపతిరెడ్డికి సన్మానం

భువనగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :



భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ రఘుపతిరెడ్డికి వైద్యసేవా రత్న అవార్డు వచ్చిన సందర్భంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అతహార్ మంగళవారం ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అతహార్ మాట్లాడుతూ భువనగిరి పట్టణానికి ఇలాంటి గౌవరం దక్కడం చాలా సంతోషం అని అతిపెద్ద సంస్థ అయిన ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు అవార్డు అందజేయడం గొప్పవిషయమని కొనియాడారు. మరిన్ని సేవలు అందించి ఇంకా గొప్ప అవార్డులు సాదించాలని డాక్టర్ రఘుపతిని రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షకీల్, పట్టణ అధ్యక్షులు సాయి నివాస్, పట్టణ యూత్ కార్యదర్శి రాఖేష్, పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి సోహైల్, నాయకులు అనీల్ రేవంత్, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులుగా జయశంకర్ గౌడ్

భువనగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :



టియుడబ్ల్యూజెహెచ్ 143 నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుండగోని జయశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా టియుడబ్ల్యూజె మహాసభలు యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించగా ఉమ్మడి జిల్లా సమావేశంలో నల్లగొండ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. గతంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉంటూ జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడంతో పాటు యూనియన్ బలోపేతానికి ఎంతో కృషి చేయడంతో ఆయన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షులుగా జయశంకర్ గౌడ్ నియమితులయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను కాపాడటానికి, జర్నలిజంలో నైతిక విలువలను పెంపొందించడానికి కృషి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. టియుడబ్ల్యూజె నాయకులు, సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

మోటకొండూర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :



ఇటీవల మండల కేంద్రంలోని మాజి మార్కెట్ కమిటి డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి తండ్రి సిద్దారెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పల్ల వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, సింగిరెడ్డి నర్సిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణరెడ్డి, వెంకటాచారి, ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, అనంతుల ఎల్లారెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, పైళ్ల బంగారు రెడ్డి, మల్గ వెంకటేశ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబివిపి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

భువనగిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :

ఏబివిపి భువనగిరి శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని వివిద పాఠశాలల విద్యార్థులకు స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా ఎస్ఆర్‌కె మినీ ఫంక్షన్ హాల్‌లో వ్యాసరచన పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణ ఎస్సై తేజంరెడ్డి పాల్గొని విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రతీ విద్యార్థి ఈ దేశం కోసం, సమాజం కోసం పనిచేయాలని, దేశ శ్రేయస్సు ప్రథమ లక్ష్యంగా పెట్టుకుని స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ, విభాగ్ ఎస్ఎఫ్‌డి కన్వీనర్ సామల సాయికుమార్, నగర



కార్యదర్శి నల్లవెల్లి శివకుమార్, ప్రసన్న, సంజన, సాయి, వివిధ పాఠశాల యాజమాన్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయానికి దైద రూ.50వేల విరాళం

కట్టంగూర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త



మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీసాయిమణికంఠ దేవాలయానికి టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ రూ.50వేల విరాళాన్ని ప్రకటించారు. ఈమేరకు మంగళవారం జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ఆయన శ్రీసాయిమణికంఠ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, చెరుకు యాదగిరి, రెడ్డిపల్లి వీరస్వామి, యర్కల లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కారోబార్ బిల్ కలెక్టర్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సలహాదారునిగా గుండాల

కట్టంగూర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త



గ్రామపంచాయతీ కారోబార్ బిల్ కలెక్టర్ ఉద్యోగుల సంఘం(బిఆర్ఎస్ అనుబంధం) రాష్ట్ర ముఖ్య సలహాదారులుగా మండలంలోని కలిమెరకు చెందిన గుండాల మల్లేష్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు హైద్రాబాద్‌లో జరిగిన ఆ సమావేశంలో మల్లేష్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుండాల మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారధ్యంలో ఉద్యోగుల భద్రత, వారి హక్కుల సాధనకై రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మాత్యులుతన్నీరుహరీష్‌రావు సారధ్యంలో మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ద్వారా పరిష్కారానికి కృషి చేస్తానని మల్లేష్‌గౌడ్ తెలిపారు. ఉద్యోగులంతా భారత రాష్ట్ర సమితికి మద్దతుగా గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయుటకు సర్పంచులకు సహకరించి తమవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా తనను ఎన్నుకున్న కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ఉపాధిహామీ ప్రజావేదిక

డిండి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 38 గ్రామపంచాయతీలకు అక్టోబర్ 2019 నుంచి మార్చి 2022 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం తనిఖీలు నిర్వహించారని, సామాజిక తనిఖీలో భాగంగా ఈనెల 28న బుధవారం ఉదయం 9గంటలకు ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## డిండి సమగ్రాభివృద్ధే లక్ష్యం

డిండి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



డిండి పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధే చేయడమే లక్ష్యమని డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం డిండి పట్టణంలోని పద్మశాలికాలనీలో మంచినీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతుండగా సర్పంచి చొరవతీసుకొని నూతనంగా మోటారును బిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిండిని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సహకారంతో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి నూకం వెంకటేశ్, వార్డుసభ్యులు నర్సింహ, నిరంజన్, మత్స్య సహకార సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, పంచాయతీ సిబ్బంది గంగాధర్, కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సర్పంచికి కృతజ్ఞతలు తెలిపారు.

## రసాయన పరిశ్రమలను సందర్శించిన అటవీ అధికారులు



బీబీనగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :

మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలోగల ఆస్టర్ ఇండస్ట్రీస్, అజంతా కెమికల్ రసాయ పరిశ్రమలను యాదాద్రి భువనగిరి శారెస్ట్ డిప్యూటి రేంజ్ అధికారి నిఖిల్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కంపెనీల్లో బాలియర్లకు కలపను వాడే తీరును పరిశీలించారు

## రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి బిజెపి కిసాన్‌మోర్చా

కేతేపల్లి,27డిసెంబర్,ప్రభాతవార్త:

రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు బిజెపి నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉపాధ్యక్షులు ఐతగోని అనిత, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షులు రాచగొండ గోపి, జిల్లా కార్యవర్గ సభ్యులు జటంగి రామచంద్రయ్య, కురెల్లి వెంకన్న, జిల్లా నాయకులు అధ్యక్షులు చెరుకు రోశయ్య, రాచకొండ చంద్రశేఖర్, రాచకొండ జానయ్య, మండల ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకన్న, ఉపాధ్యక్షులు విరబోయిన నాగయన, యువమోర్చా అధ్యక్షులు జటంగి సైదులు, గుడివాడ శక్తికేంద్ర ఇంన్చార్జ్ కోళ్ల సందీప్, బిజెపి నాయకులు, గుడివాడ రైతులు, ఉన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప మండలపూజ





కట్టంగూర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప అన్న నామస్మరణలతో కట్టంగూర్ పట్టణమంతా మారుమోగింది. మండలకేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీసాయి మణికంఠ స్వామి ఆలయంలో మంగళవారం శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి 13వ మండలపూజా మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శబరిమల ఆలయ పూజా విధానంలో గత 41 రోజులుగా నిత్యం గణపతిహోమం, అష్టాదశ కలశపూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల పూజ సందర్భంగా ఆలయ పూజారి కొటారు సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో గణపతిహోమం నిర్వహించి శాస్త్రోక్తంగా పూర్ణాహుతి జరిపించారు. అనంతరం ఆలయంలో 108 కలశాల పూజ నిర్వహించి ధర్మశాస్త్రవారికి అభిషేకం నిర్వహించారు. ఆలయ పూలగురుస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పాలు, పెరుగు, ఆవు, నెయ్యి, తేనే, విభూతి, చందనం, పన్నీరు పలురకాల పుష్పాలతో కనకాభిషేకాలను భక్తుల నామస్మరణల మధ్య ఘనంగా నిర్వహించారు. సాయంత్రం మహాపడి పూజ నిర్వహించి 18 మెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లలమర్రి ఉపేందర్ ధ్వర్యంలో ఆలపించిన భజనలు భక్తులను ఉర్రూతలూగించాయి. ఈసందర్భంగా ఆలయంలో టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్యఅంజమ్మ దంపతులు, జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకమ్మసాగర్, పెద్ది బాలనర్సింహగౌడ్, చెరుకు యాదగిరి, రెడ్డిపల్లి వీరస్వామి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు వంగూరి లక్ష్మయ్య, కోమటి నర్సింహ, గాదగోని వెంకన్నగౌడ్, పోగుల చంద్రయ్యగౌడ్, వంగూరి మణికంత, నర్సింహ, ఆలయకమిటీ అధ్యక్షులు పోగుల నర్సింహ, గుడిపాటి శివప్రసాద్, కడవేరు మల్లిఖార్జున్, మిట్టపల్లి శివశంకర్, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కూలీల శ్రమను దోచుకుంటున్న పాలకులు

### - ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

దేశంలోనే ప్రజానీకానికి అన్నం పెడుతున్న రైతు వ్యవసాయ కూలీల శ్రమను కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు దోచుకుంటున్నాయని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గౌడ భవనంలో అఖిల భారత రైతు కూలీ సంఘం సమావేశాన్ని పున్నం ప్రభాకర్, ముల్కూరి జగ్గన్న, ముంజంపల్లి వీరన్నల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమీషన్ నివేదిక ప్రకారం రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వటం లేదని, రైతు పంటకే ఖర్చు పెట్టుబడి రాక అప్పుల పాలవుతున్నారన్నారు. కౌలు రైతులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని కోరారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం కోసం 70 సం॥లుగా పోరాడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. కనీస వేతనం 600 ఉండే విధంగా చట్టం చేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అందుకు రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం వత్తాసు పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాయం చిన్న చంద్రన్న, బిల్లకంటి సూర్యం, పైండ్ల యాకయ్య, భూక్యా సంతోష్, కట్టయ్య, భిక్షం, లింగాచారి, యాకయ్య, భాస్కర్ రెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల పనులలో నాణ్యత లేకపోతే చర్యలు తీసుకుంటాం

### - జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల పనులలో నాణ్యత లేకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. శశాంక స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రగతి సమావేశం మందిరంలో మన ఊరు మన బడి పాఠశాల అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి పాఠశాల అభివృద్ధి పనులకు నిధులను ప్రభుత్వం మంజూరు చేయటం జరిగిందని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మరికొన్ని నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలానికి రెండు పాఠశాలకు చొప్పున 16 మండలాలకు 32 పాఠశాలలను ప్రత్యేకంగా మోడల్ స్కూల్సులను ఎంపిక చేసి అభివృద్ధి పరుస్తున్నట్లు తెలియచేశారు. ఈ పనులను ఈ నెల 31 వరకు వందశాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ర్యాంపు తప్పనిసరిగా ఏర్పాటుచేసి క్రీడాప్రాంగణం కనిపించాలని, పనులను చేపట్టడంలో ఇన్నోవేటివ్‌గా ఆలోచించాలని, పాఠశాలలో క్రమపద్ధతిలో పూలమొక్కలను నాటి అందంగా కనిపించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జెడ్పీ సీఈవో రమాదేవి, జిల్లా విద్యాధికారి ఎండి అబ్దుల్ హై, మండలాభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల ప్రత్యేకాధికారులు, పాల్గొన్నారు.



## ప్రభుత్వంపై సర్పంచులు ఆకలి పోరాటం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

ప్రజలు గత ఎన్నికల్లో ఎంతో నమ్మకంతో గ్రామాలలో ప్రజాప్రతినిదులుగా మమ్ములను గెలిపిస్తే ప్రభుత్వం ద్వారా అమలయ్యే సంక్షేమ పథకాల ద్వారా పనులను చేపట్టి సుమారు సంవత్సరం కావస్తున్నా చేసిన పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పంచాయితీ అధికారి కార్యాలయం ముందు జిల్లాలోని 18 మండలాల పరిధిలో సర్పంచులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచులు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నెల్లికుదురు సర్పంచ్ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 90 శాతం మంది బిఆర్ఎస్ పార్టీ సర్పంచులము ఉన్నామని, అప్పులు తెచ్చి మరీ గ్రామాలలో పనులను చేపడితే ఇప్పటికీ బిల్లులు రాకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక అవస్థలు పడుతున్నామన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామ పంచాయితీలకు మంజూరయ్యే నిధులను అధికారులు దారి మళ్లిస్తున్నారని, సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా గ్రామ పంచాయితీ తీర్మాణం లేకుండానే నిధులను పక్కదారి మళ్లించడమేమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామాలలో ఏ పనులు చేపట్టాలన్నా అధికారులు మాపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు మంజూరు చేయకున్నప్పటికీ పనులను పూర్తి చేపిస్తున్నారని ఆవిధంగా బిల్లులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం ఎందుకు చూపిస్తున్నారని ప్రశ్నించారు. చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయకుంటే ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుందని, అందుకు అధికారులు వెంటనే బిల్లులను మంజూరు చేయాలని లేనియెడల దశల వారీగా పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా గ్రామా సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కమిటి ఎన్నిక

అడవిదేవులపల్లి,27డిసెంబర్, ప్రభాతవార్త:



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అడవిదేవులపల్లి మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో యూనియన్ మండల అధ్యక్షులుగా పోలు పుల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా సన్నాయిల రాము, కార్యదర్శిగా గోళ్ల మహేష్, ఉపాధ్యక్షులుగా కేశబోయిన నరసయ్య, బండి నాగేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శులుగా మున్నావెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా చింతల కోటేశ్వర్‌రావు, సోమగాని రవికుమార్, కొర్ర గోవర్ధన్ కోశాధికారి కొటె శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు జి. వెంకన్న, సీనియర్ జర్నలిస్ట్ గుండ మహేష్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మంద సైదులు, జయరాజ్, సీనియర్ నాయకులు నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

అడవిదేవులపల్లి,27డిసెంబర్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని వివిద పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించి , డబుల్‌బెడ్‌రూంలు కట్టించి ఇవ్వాలని మంగళవారం తహసీల్దార్ కార్యాయలంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నూతన కమిటి ఆధ్వర్యంలో ఇన్చార్జ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోలు పుల్లా రెడ్డి మాట్లాడుతూ సంస్థలు వేరైనా జరనలిజం ఒకటే అనే నినాదంతో జర్నలిస్టులకు అండగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అనేక పోరాటాలు అనేక పోరాటాలు చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. కావున ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల చిత్తశుద్ధిచూపి జర్నలిస్టులకు సొంత ఇండ్లు నిర్మించి ఇవ్వాలని , ప్రభుత్వం తరుపున స్థలాలు కేటాయించి డబుల్ బెడ్‌రూంలు కట్టి ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నామని తెలిపారు. మండలంలోని జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా వారికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. రామకృష్ణ, రాష్ట్ర కమిటి సభ్యులు వెంకన్న, జసీనియర్ జర్నలిస్ట్ గుండ మహేష్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మంద సైదులు, జయరాజ్, సీనియర్ నాయకులు నాగేందర్, సోమగాని రవికుమార్, కొర్ర గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## 29న జాబ్‌మేళా

నల్లగొండ కలెక్టరేట్,27డిసెంబర్, ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈనె 29న నల్లగొండలోని జ్యోతి ఒకేషనల్ జూనియర్ కళాశాల హైద్రాబాద్ రోడ్‌నందు జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధికల్ప అధికారి ఎన్. పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారికి 10నుండి 30వేల వరకు జీతం ఇవ్వబడుతుందని, అభ్యర్థులు 10వ తరగతినుండి పిజి , ఐటిఐచదివి 18నుండి 35 సంవత్సరాల వయసు కలిగినవారు ఇందుకు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, సర్టిఫికెట్‌లతో జ్యోతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఆమె పేర్కొన్నారు.

## రైతు బంధుకు ధరఖాస్తుల స్వీకరణ

తిప్పర్తి,27డిసెంబర్,ప్రభాతవార్త:



నూతన భూపట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతు బంధు పొందుటకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సన్నీరాజ్ తెలిపారు. ధరకాస్తు చేసుకునేవారు వ్యవసాయ కార్యాలయం నుండి ధరకాస్తు పారం పొంది పట్టేదార్ పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్కు జీరాక్స్‌లను సమర్పించాలని, అదేవిదంగా పిఎం కిసాన్‌ను ప్రతి రైతు ఈ కెవైసి చేయించుకోవాలని అన్నారు. ధరకాస్తులను ఏఈవోలకు అందజేయాలని అన్నారు.

# రైతులను నట్టేట ముంచుతున్న కేసిఆర్ ప్రభుత్వం

**కేంద్రం పథకాలను పేరు మార్చుతున్న ప్రభుత్వం**

**కేసిఆర్ అవినీతి సొమ్మును కక్కించే వరకు నిద్రపోం**

**రైతులకు సబ్సిడీ ఎరువులు, పనిముట్లు ఇస్తుంది కేంద్రమే**

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**

**కిసాన్ మోర్చ రాష్ట్ర మాజీ అధ్యక్షులు నరహరి వేణుగోపాల్ రెడ్డి**

*ములుగు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత ం విద్యార్థుల తా ్యగాల పునాదులపై గద్దెనెక్కి లేనిపోని హామీలను కురిపించి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులు, ప్రజలకు ద్రోహం చేస్తోందని, రైతులను ముంచుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ములుగు లోని కలెక్టరేట్ ఎదుట మంగళవారం రైతు ధర్నా నిర్వహించారు. కలెక్టరేట్ ముందు భారీ టెంట్లు వేసిన నాయకులు ఆయా మండలాల నుంచి భారీ మొత్తంలో జనసమీకరణ చేశారు. సుమారు 4 గంటల పాటు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మొదట ములుగు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లను మార్చి తమ పేర్లు పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పబ్బం గడుపుతుందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని, పాలకుల అవినీతి సొమ్మును కక్కిస్తామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన కార్యక్రమంలో వేలాది మంది హాజరుకావడం చూస్తే రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ప్రజలకు వ్యతిరేకత ఉందని ఆయన తెలిపారు. సి.ఎం కేసిఆర్ రైతులకు లేనిపోని మాయమాటలు చెప్పి వాటిని అమలు చేయకుండా ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేయకుండా బ్యాంకుల నుండి వడ్డీలు పెరిగి ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి దిగజార్చారని ఆయన పేర్కొన్నారు. 37 మంది ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన సిఎం కేసిఆర్ సెకండ్ సేల్ గా ఉన్న నలుగురు ఎమ్మెల్యేలను బిజెపి వాళ్లు కొనడానికి ఎరవేశారనడం సిగ్గుచేటని ప్రేమెందర్ రెడ్డి అన్నారు. రాజీనామా చేయకుండానే ఎమ్మెల్యేలను కొని మంత్రి పదవులు కట్టబెట్టి నీచ రాజకీయాలు చేసే బీఆర్ఎస్ నేతలకు కొనుగోళ్ల పై మాట్లాడే హక్కు లేదన్నారు. హుజురాబాద్, దుబ్బాకల్లో ప్రజల తీర్పు శ్రేష్టమైనదని, అదేవిధంగా మునుగోడు లో సైతం అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి స్వల్ప మెజార్టీతో ఓడి ప్రజల్లో గెలుపొందారని ఆయన తెలిపారు. యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఎగనామం పెట్టారని, కేంద్ర ప్రభుత ్వం మేకిన్ ఇండియాతో యువత దారి చూపిస్తుందని పేర్కొన్నారు.

**రైతులకు సబ్సిడీ ఎరువులు, పనిముట్లు ఇస్తుంది కేంద్రమే...**

**కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నరహరి వేణుగోపాల్ రెడ్డి**

రాష్ట్రంలో దొంగల ప్రభుత్వం నడుస్తుందని, కేంద్రం ఉపాధి హామీ కింద నిధులు ఇస్తే మిషన్ కాంపొనెంట్ ద్వారా ఖర్చు చేయకుండా నిధులు కాజేస్తున్నారని బిజెపి అనుబంధ కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు నరహరి వేణుగోపాల్ రెడ్డి అన్నారు రూ. 151 కోట్లు కేంద్రం వెనక్కి ఇవ్వాలని ఆదేశించడంతో రాష్ట్రంలో సర్పంచులకు తప్పుడు సంకేతాలు ఇస్తూ నెపాన్ని కేంద్రంపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. 15 వ ఆర్థిక సంఘం నిధులను డైరెక్టుగా జీపీలకు ఇవ్వాలని చూస్తుంటే అక్కడ కూడా అకౌంట్ ఫ్రీజింగ్ లు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ద్వారా వరి, పత్తి పంటలకు రూ. 45 వేలు, రూ. 35 వేలు రుణాలు ఇస్తుందని, కానీ అదికూడా ఇవ్వనివ్వడం లేదన్నారు. వన్ ఇండియా వన్ యూరియా పథకం ద్వారా యూరియా, డీఏపీ, సూపర్ ఎరువులకు సబ్సిడీ ఎరువుల ద్వారా లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. ధరణితో రైతుల జీవితాలను సిఎం కేసిఆర్ ఆగం చేశారని, వందల ఎకరాల భూములను వెబ్ సైట్‌లో కనిపించకుండా చేశారని, తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామగ్రామాన తెలియజెప్పి వచ్చే ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేస్తూ అధికారమే లక్ష్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ములుగు జిల్లా ఇంచార్జీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, గిరిజన మోర్చ పాలసీ రీసెర్చ్ కన్వీనర్ భూక్య రాజు నాయక్, నియోజకవర్గ నాయకులు భూక్య జవహర్ లాల్, జిల్లా ప్రధానకార్యదర్శి నగరపు రమేష్, గాజుల కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ తక్కల్లపల్లి దేవెందర్ రావు, జిల్లా నాయకులు అడప బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, కొండూరు నరేష్, అల్లె జనార్ధన్, శీలమంతుల రవీంద్రచారి, శివగాని స్వప్న, కర్ర సాంబశివరెడ్డి, మేడిశెట్టి ఓం రా, పోదెం రవీందర్, జాడీ లక్ష్మీ, దొంతి రెడ్డి వాసుదేవా రెడ్డి, జినుకల క్రిష్ణాకర్ రావు, కొత్త సురేందర్, చందా జ్యోతి, మహ్మద్ పాషా, రాయకంటి పరమేశ్వర్, కావేరి అర్జున్, చల్లూరి మహేందర్, జాడీ రామరాజు నేత, పోరిక ఉత్తం కుమార్, రుద్రారపు సురేశ్, ఇమ్మడి రాకేశ్ యాదవ్, మద్దినేని తేజరాజు, మల్లెల రాంబాబు, లోడే శ్రీను, వెంకన్న, బోడ నవీన్, కోయిల కవిరాజు, ఒజ్జల కిరణ్, గద్దెల రఘు, గాలి వేణు, గాదం కుమార్, మహ్మద్ మీరా, కారుపోతుల యాదగిరి గౌడ్, జంగా హన్మంత రెడ్డి, గంగిశెట్టి రాజ్ కుమార్‌లతో పాటు సుమారు 1200 మంది కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# కోట్ల నిధులు ... నిర్లక్ష్యపు పనులు !!

**-రోడ్డు విస్తరణ లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు**

**-నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హైవే శాఖ అధికారులు**

**-తాడ్వాయి క్రాస్ నుండి హరిత హోటల్ దాక పనుల జాడలేదు**

**-పట్టింపులేకుండా చూస్తు కాంట్రాక్టర్ వ్యవహారం**

**-తాడ్వాయి క్రాస్‌రోడ్డులో టూరిస్టు వాహనాన్ని ఢీ కొన్న లారీ**

**-పనులు చేపట్టక మూలుకుతున్న రూ.12కోట్ల నిధులు**

**-రోడ్డును విస్తరణ చేస్తేప్రమాదాలు నివారణ ఉండేవి**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయిలో రోడ్డు విస్తరణకు రూ.12కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. రోడ్డు ఇరుకుగా ఉండడంతో రోడ్డు ప్రమాదాలు తరుచూ జరుగుతున్నాయి. తాడ్వాయి క్రాస్‌లో మల్లూరుగుట్ట సందర్శనకు వెళ్తున్న మినీ టూరిస్టు వాహనాన్ని లారీ ఢీ కొట్టింది. తాడ్వాయిలో ఆగి ఉన్న వాహనాన్ని ఢీ కొట్టగా ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. డ్రైవర్‌తో సహా వాహనంలో ప్రయాణిస్తున్న 12 మంది విహారయాత్రికులకు తీవ్రగాయాలయ్యాయి. మంగళవారం తెల్లవారుజామున సంఘటన చోటుచేసుకుంది. వేములవాడలోని సిరిసిల్లాకు చెందిన కొందరు వ్యక్తులు మినీ బస్సులో మంగపేటకు బయలుదేరారు. మల్లూరుగుట్టను సందర్శించి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు వస్తున్నారు. తాడ్వాయికి చేరేలోగా ఎదురు వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ క్రమంలో ఏటూరునాగారం వైపు నుండి హన్మకొండకు వెళ్తున్న ధాన్యం లారీ ఆగి ఉన్నవాహనాన్ని ఢీ కొట్టడంతో భారీ ప్రమాదం తప్పింది. తీవ్రగాయాలు అయిన క్షతగాత్రులు కిందపడిపోయారు. ఈ విషయాన్ని చూసిన పోలీసులు క్షతగాత్రులను తాడ్వాయిలోని ఆసుపత్రికి చేర్చారు. ప్రథమ చికిత్స అనంతరం వారిని ములుగు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు ధాన్యం లారీని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నాడు. రోడ్డు విస్తరణ లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. రోడ్డు విస్తరణ చేపట్టేందుకు ప్రభుత్వం రూ.12కోట్లను మంజూరు చేయగా కాంట్రాక్ట్ పనులు చేపట్టగా నిర్లక్ష్యం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు కూడా పట్టింపులేకుండా ఏడాది కావస్తున్న నిధులు మూలుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా నీరు గారిపతుందని అంటున్నారు.



# విభజన చట్టం హామీలను నెరవేర్చని కేంద్ర ప్రభుత్వం

**ట్రైబల్ యూనివర్శిటీ ఏర్పాటులో పట్టింపు లేదు**

**తెలంగాణ రాష్ట్రాభివృద్ధి పట్టని బిజెపి ప్రభుత్వం**

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**

**వెంకటాపూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణా రెడ్డి**

*వెంకటాపూర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :*



విభజన చట్టంలో పేర్కొన్న హామీలను నెరవేర్చకుండా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. రామప్ప దేవాలయం సందర్శన కోసం రాష్ట్రపతి రామప్పకు ఈ నెల 28 న వస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోవడం లేదని తెలిపారు. ట్రైబల్ యూనివరి ్శటీ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం అడిగినా భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రా ష్ట్ర అధ్యక్షులు యూనివర్శిటీ ఏర్పాటులో ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేసేందుకు రామప్ప వస్తున్న రాష్ట్రపతి దృష్టికి తాము తీసుకుపోవాలని తాము నిర్ణయంతో ఉన్నామని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే గిరిజన యూనివరి ్శటీని ప్రారంభించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ లో అభివృద్ధే లక్ష్యంగా కేసిఆర్ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, ఇన్నేళ్లు పరిపాలించిన కాంగ్రేస్ పార్టీ రాష్ట్రానికి చేసెంది ఏమి లేదని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో వెంకటాపూర్ సర్పంచ్ మేడబోయిన అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుల్లెట్ ఓదెలు, బుర్ర సమ్మయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్, మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు సాద యాదగిరి, పోశాల వీరమల్లు, మేడారం బోర్డు డైరెక్టర్ సానికొమ్ము ఆదిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొంతల రాజు, అమర్ సింగ్, బల్గూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 27,ప్రభాతవార్త:*



ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ నుంచి చలికాల దృష్ట్యా ఆశ్రమ విద్యార్థినీ, విద్యార్థులకు సరఫరా అయినటువంటి స్వెటర్లను గిరిజన సంక్షేమ పాఠశాలలు మరియు మరియు వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ (ఐఏఎస్) ఆదేశాల మేరకు ములుగు జిల్లాకు 6183 స్వెటర్లను పంపిణీ చేయడం జరిగిందని ఏటూర్‌నాగారం ఏసీఎంఓ మరియు పీఎంఆర్‌సీ ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ఇట్టి స్వెటర్లనుతక్షణమేఏ పంపిణీ చేయాలని ఏసీఎంఓ కోడి రవీంధర్, జీసీడీవో సుగుణ, హాస్టల్ వార్డెన్‌లు మరియు పాఠ శాలల ప్రధా నోపా ధ్యాయులకు మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోడౌన్ ఇంచార్జి మైనర్‌బాబు, నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లలకు వాటర్ ఫిల్టర్ల పంపిణి

*గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



మండలంలోని దివ్యాంగ పిల్లల కుటుంబాలకు లోడి సంస్థ ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్లు పంపిణి చేసారు. ఈమేరకు గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కుసుమ సురేష్ తమ సిబ్బందితో కలిసి వీటిని పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉంటున్న దివ్యాంగ పిల్లలకు శుద్ధి చేసిన మంచినీరు అందించేందుకు వాటర్ ఫిల్టర్లు ఉపయోగపడతాయన్నారు. కేరళ రాష్ట్రానికి చెందిన సేవ్ ఎ ఫ్యామిలీ వారి సహకారంతో మండలానికి చెందిన 100 మంది దివ్యాంగ పిల్లల కుటుంబాలకు వాటర్ ఫిల్టర్లు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.పిచ్చిరెడ్డి, కె.యశోద పాల్గొన్నారు.

## ఏజెన్సీలో వాహనాల తనిఖీ

*గంగారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



ఏజెన్సీలోని గంగారం మండలం కాటినాగారం గ్రామంలో ఎస్ఐ ఉపేందర్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాటినాగారం ప్రధాన మార్గంలో వెళుతున్న వాహనాలను పోలీసులు సోదా చేసారు. సరైన నంబర్‌ప్లేట్లు లేని వాహనాలను, సంబంధిత పేపర్లు, లైసెన్సులు లేకుండా నడుపుతున్న వాహనాలను గుర్తించి యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోమారు ఇదే విధంగా పట్టుబడితే వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు.

## టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కమిటీలో పలువురు ఎంపిక

*పాలకుర్తి, డిసెంబరు27 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేసన్ జనగామ జిల్లా కమిటీలో పాలకుర్తి మండలానికి చెందిన ఐదుగురు ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా



ఎన్నికైనట్లు సంఘం జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కమిటీలో మండలంలోని విస్నూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న టి.హేమలత జిల్లా ఉపాధ్యక్షురాలుగా, నేతి కొండయ్య, శాగ నర్సయ్యలు ఆడిట్ కమిటీ సభ్యులుగా, తోట వెంకటేశ్వర్లు అకాడమిక్ సెల్ కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు తెలిపారు. ఈసందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## హైవే నిర్మాణ పనులు పూర్తి చేయాలి

*గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

జిల్లాలోని కంబాలపల్లి నుండి గూడూరు మీదుగా బుధరావుపేట వరకు చేపట్టిన నేషనల్ హైవే నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించి ప్రజలు



ఎదుర్కొంటున్న అసౌకర్యాలను తొలిగించాలని సిపిఐ మండల కన్వీనర్ మాలోతు రవీందర్ డిమాండ్ చేసారు. ఈమేరకు పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేసారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి స్పీడ్ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని, హైవే వెంట ఉన్న గ్రామాల వద్ద బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా గూడూరు మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సర్కిల్ నిర్మించి సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరారు. హైవే నిర్మాణ పనుల్లో చాలా కాలంగా చోటు చేసుకుంటున్న జాప్యం కారణంగా రోడ్డు అనుకూలంగా లేక తరచుగా వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. హైవేపై ప్రమాదాల నివారణకు అవసరమైన స్పీడ్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పార్టీ నాయకులు భరత్, చిరంజీవి, శ్రీను, యాక్య ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

*గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని వడ్డెరిగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన శివరాత్రి ఇద్దయ్య కుటుంబ సభ్యులను సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ పరామర్శించారు. ఈమేరకు మంగళవారం కుటుంబ సభ్యులను కలిసిన సర్పంచ్ వారికి 50 కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు యాకయ్య, శ్రీపాల్‌రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతానికి గురై తీవ్రగాయాలు

*కేసముద్రం, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

విద్యుద్ఘాతానికి గురై ఓ వ్యక్తి తీవ్రగాయాల పాలైన సంఘటన మండలంలోని కోరుకొండపల్లి శివారు వేముతండాలో మంగళవారం రాత్రి జరిగింది. తండాకు చెందిన బానోతు వెంకన్న తన ఇంటిలో విద్యుత్ వైరు పని చేస్తున్న క్రమంలో విద్యుద్ఘాతానికి గురై తీ వ్రంగా గాయపడినట్లు తండావాసులు తెలిపారు. వెంటనే అతడిని 108లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా వెంకన్న పరిస్థితి విశమంగా ఉన్నట్లు తెలిసింది.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

*మహబూబాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గత సంవత్సరం సేవాలాల్ జయంతి నిధులను విడుదల చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్‌కు సంఘం ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి జిల్లాకు సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని పది లక్షల నిధులను కేటాయించాలని, గిరిజనుల సమస్యలను పరిష్కరించి ఎస్టీ కమీషన్‌ను ఏర్పాటుచేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం మంజూరు చేసి గిరిజనులకు 5 లక్షల రూపాయలు కేటాయించాలని, గిరిజన బంధును అమలు చేయాలని, గిరిజన యూనివర్సిటీని మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుగులోతు నందూలాల్ నాయక్, పట్టణాధ్యక్షులు బోడ దిలీప్, భూక్యా పండరి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*



రెక్కల ఆస్తిగా చెమట కష్టమే పెట్టుబడిగా గొడ్డు చాకిరీ చేసి మొత్తం సమాజానికి తిండి పెడుతున్న శ్రామిక వర్గమే వ్యవసాయ కూలీలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర మహేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 15వ వార్డు ప్రాంతంలో ఈ నెల 29న ఖమ్మం నగరంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రాజు, బానోత్ బాబు, బానోత్ విజయ్, భూక్యా రవి, మోతీలాల్, ఐలయ్య, బానోత్ బలరాం, ఆంగోతు రమేష్, వెంకన్న, అశోక్, రాపర్తి శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు అధికారులతో రాష్ట్ర డిజిపి సమీక్ష

### - జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

*మహబూబాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

గత నవంబర్ నెలలో మొత్తం జరిగిన నేర పరిశోధనలపై రాష్ట్ర డిజిపి మహేందర్ రెడ్డి జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ , ఇతర పోలీస్ అధికారులు ఈ కాన్ఫరెన్సులో పాల్గొని వివిధ నేరాలకు సంబంధించిన అంశాలను డిజిపికి వివరించారు. ఈ కాన్ఫరెన్సులో ఎస్పీతో పాటు ఎస్‌బిసిఐ ఫణీందర్, డిపివో అధికారులు డిసిఆర్బీ ఎస్సై ప్రవీణ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. చీ

## ఇంటి బంధు పథకం పెట్టండి

*కేసముద్రం, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



రాష్ట్రవా వ్యప్తంగా ఇళ్లు లేని పేదల కోసం ఇంటి బంధు పథకం ప్రవేశ పెట్టాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో మంగళవారం నిర్వహించిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేదలు స్వంత ఇల్లు లేని దయనీయ పరిస్థితిలో ఉన్నారని, వారిని గుర్తించి ప్రభుత్వ ఇళ్లు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల వాగ్దానాలను పూర్తి స్థాయిలో అమలు పరచడంలో రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందని విమరి శ్ంచారు. మిగులు బడ్జెట్‌తో ఏర ్పడిన తెలంగాణాను అప్పుల రాష్ట్రంగా మార్చారని, తెచ్చిన అప్పులను ఉత్పత్తి రంగాలపై పెట్టకుండా రాజకీయ ప్రయోజనాలకు వెచ్చించారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ ట్ర వ్యాప్తంగా వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. పేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న గురుకులాలు, హాస్టళ్లకు స్వంత భవనాలు లేక ఇబ్బందులు పడుతుండగా ప్రభుత్వ భూముల్లో వాటి కొరకు పక్కా భవనాలు నిర్మించలేని పరిస్థితి ఉందన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు కంచ వెంకన్న, నూకల ఉపేందర్, బందెల వీరస్వామి ఎస్‌కె సలీం, ఎల్లయ్య, బుచ్చిరామయ్య పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాలను ఉపయోగంలోకి తేవాలి

**- అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్**

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు27 (ప్రభాతవార్త) :*



క్రీడాప్రాంగణాలను ఉపయోగంలోకి తీసుకరావాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ తెలిపారు. మంగళవారం మండలంలోని పాముసూరు గ్రామంలోని వివిధ అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రామంలోని పల్లెప్రకృతివనం, కమ్యునిటీ ప్లాంటేషన, నర్సరీ, క్రీడాప్రాంగణం మొదలగు వాటిని పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. క్రీడాప్రాంగణంలో క్రీడలు ఆడుటకు అనుకూలంగా ఎర్రమట్టి పోసి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా నర్సరీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీపీవో ఎన్.వసంత, ఇన్‌చార్జి ఎంపీడీవో దాసరి కృష్ణ, ఏపీవో ప్రేమయ్య, సర్పంచ్ కోతి రేణుక, రాములు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, టీఏలు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు నిత్యావసర సరుకుల పంపిణీ

*జనగామ రూరల్, డిసెంబరు27 (ప్రభాతవార్త) :*



పిన్నింటి కావ్యశ్రీ-బాపురెడ్డి దంపతుల కుమార్తె సహస్ర రెడ్డి జన్మదిన వేడుకలు జనగామలోని వర్ధన్ అనాథ ఆశ్రమంలో మంగళవారం జరుపుకున్నారు. ఈసందర్భంగా అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు, పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ ఖలీల్‌బేగం ఆజాం, బీఆర్ఎస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి కరుణాకర్, బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్త మహ్మద్ జహంగీర్ తదితరులు పాల్గొని అనాథలకు అండగా ఎల్లపుడు ఉంటామని తెలిపారు.

# గుండెపోటుతో ఆరవ తరగతి విద్యార్థిని మృతి

*బచ్చన్నపేట, డిసెంబరు27 (ప్రభాతవార్త) :*

మండలంలోని పోచన్నపేట ప్రాథమిక పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. పోచన్నపేట గ్రామంలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న నిలిగొండ అంజనేయులు-లక్ష్మీ దంపతుల కుమార్తె సౌమ్య స్థానిక పాఠశాలలో ఆరవ తరగతి చదువుతుంది. మంగళవారం ఉదయం 5.30గంటలకు గుండెపోటుతో మరణించింది. దీంతో ఈవిషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు శోకసంద్రంలో మునిగిపోయారు. తమ గురువులతో కలిసి వచ్చి పుష్పగుచ్ఛాలతో సంతాపం ప్రకటించడంతో చిన్నారి మృతిపట్ల స్థానికులు బోరున విలపించారు.

# ఆయిల్‌ఫామ్ లక్ష్యాలు వెంటనే పూర్తిచేయాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఆయిల్‌ఫామ్ సాగులో రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటిస్థానంలో నిలిపేందుకు అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్, వ్యవసాయ అధికారులు, ప్లాంటేషన్ కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్‌ను జిల్లా వ్యాప్తంగా కేటాయించిన లక్ష్యం 6వేల ఒకవంద ఎకరాలు కాగా, ఇప్పటివరకు 3400ఎకరాలకు డీడీలు సంబంధిత రైతులనుంచి వచ్చాయని వారికి మెటీరియల్ డ్రిప్ తదితర సామాగ్రిని వెంటనే అందించాలని ఆయన ఆదేశించారు. ప్లాంటేషన్, ఇన్స్టాలేషన్ తదితర పనులను పూర్తిచేసి వెంటనే రోజువారి నివేదిక సమర్పించాలని ఆయన అన్నారు. ఆయిల్‌ఫామ్‌లో జిల్లాలు మొదటిస్థానంలో నిలిపేందుకు అందరు సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ప్లాంటేషన్ మెటీరియల్ సరఫరాలలో వెనుకబడిన కంపెనీ ప్రతినిధులతో ఆయన స్వయంగా మాట్లాడి వెంటనే లక్ష్యాలు పూర్తి చేసేందుకు సిబ్బందిని అధికంగా నియమించాలని, ఎట్టిపరిస్థితుల్లో పనుల్లో జాప్యం చేయకూడదన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి కెఆర్.లత, జిల్లా వ్యవసాయాధికారి వినోద్‌కుమార్, హార్టికల్చర్ అధికారులు, బిందు సేద్య పరికరాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఉప్పుగల్లు గ్రామ కార్యదర్శిని సస్పెండ్‌చేసిన అదనపు కలెక్టర్

**- విధుల్లో అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవు**

**- అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్**

*జఫర్‌గఢ్, డిసెంబరు27 (ప్రభాతవార్త) :*

విధుల్లో అలసత్వం వహిస్తే వారిపై కఠినచర్యలు తప్పవని జనగామ అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ హెచ్చరించారు. మంగళవారం జఫర్‌గఢ్ మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా జఫర్‌గఢ్ మండలం ఉప్పుగల్లు గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో (నర్సరీ, తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు పూర్తి చేయనందుకు) నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను గ్రామ కార్యదర్శి ప్రశాంత్‌ను సస్పెండ్ చేయాలని ఎంపీడీవో, ఏపీఎం, టీఏలకు షోకాజు నోటీసులు జారీచేయాల్సిందిగా సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు నిబద్దత, చిత్తశుద్ధితో పనిచేయాలని, ఎలాంటి డివియేషన్స్ సహించేది లేదన్నారు. నర్సరీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు భాగున్నాయన్నారు. తీగారం గ్రామంలో మన ఊరు మనబడి పనులను తనిఖీచేశారు. పనులు కలరింగ్, పవర్ ప్లాంటేషన్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రేపు సాయంత్రంలోగా మన ఊరు మనబడి పనుల్లో కలరింగ్, పవర్‌ప్లాంటేషన్ పూర్తిచేయాలని ఆదేశించారు. తెలంగాణ క్రీడాప్రాంగణం పనులు, నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, మెయింటెనెన్స్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ జి.రాంరెడ్డి, డీపీవో వసంత, ఎంపీడీవో శ్రీధర్, స్వామి పాల్గొన్నారు.



# వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

*జఫర్‌గఢ్, డిసెంబరు27 (ప్రభాతవార్త) :*

వెనుకబడిన విద్యార్థులపట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నోడల్ ఆఫీసర్ ఫర్వేజ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో మండలస్థాయి ఎఫ్ఎల్ఎన్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించడం జరిగిందని, పాఠశాలలను సందర్శించినప్పుడు గణిత, ఇంగ్లీష్‌లో మెరుగుగా ఉన్నారని, తెలుగులో కొంత ప్రగతి తక్కువగా ఉందని తెలిపారు. తెలుగు బోధనపై ఎక్కువగా చొరవ చూపాలని టీఎల్ఎం పాఠ్యాంశానికి అనుబంధంగా ఉండాలని విద్యార్థులకు ప్రత్యక్ష బోధన బోధనోపకరణల ద్వారా అందించాలని అన్నారు. సమావేశంలో తిమ్మంపేట హెచ్ఎం శోభారాణి, జడ్పీహెచ్ఎస్ జఫర్‌గఢ్ హెచ్ఎం వై.ప్రతాప్‌రెడ్డి, ఆర్‌పీలు మహేందర్, మధుకర్, సీఆర్‌పీలు స్వామి, సాంబయ్య, సునీత, రమాదేవి పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.



# చనిపోయిన అభ్యర్థుల కుటుంబంలో ఉద్యోగం కల్పించాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు27 (ప్రభాతవార్త) :*

పోలీస్ నియామకాల్లో చనిపోయిన అభ్యర్థులకు నివాళి అర్పిస్తూ బహుజన సమాజ్ పార్టీ జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక గాంధీ చౌరస్తా నుంచి శివునిపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం చేపట్టిన పోలీసు నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి అవలంభిస్తుందని విమర్శించారు. లాంగ్‌జంప్ 3.8మీటర్లకు తగ్గించాలని, చనిపోయిన అభ్యర్థుల కుటుంబాలకు 50లక్షల నష్టపరిహారం చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రన్నింగ్, షాట్‌పుట్ క్వాలిఫై అయిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష రాసే అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్ర హోం మంత్రి, సీఎం వెంటనే స్పందించి అభ్యర్థులకు న్యాయం చేయాలని వెంకటస్వామి కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు బివిఎఫ్ కన్వీనర్ మోకినపల్లి చక్రపాణి, నీరటి దీపక్‌రాజ్, బీవీఎఫ్‌సభ్యులు అభిలాష్, అశోక్, వినయ్, రంజిత్, బన్నీ, చంటి, రాజేష్, సన్నీ, అన్వేష్ పాల్గొన్నారు.



# స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, డిసెంబరు27 (ప్రభాతవార్త) :*

1990-91 బ్యాచ్‌కు చెందిన మిత్రులు వారితోటి స్నేహితుడు బడిక శ్రీనివాస్ మృతిచెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసహాయం అందచేశారు. ఈసందర్భంగా తోటిమిత్రుడు మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులకు రూ.23,500లను అందించారు. ఈ కార్యక్రమంలో నీలపవన్ ప్రసాద్, ఆముదాల భూపాల్‌రెడ్డి, సందెల శ్రీధర్, పెద్ద చిట్టిరవీందర్‌రెడ్డి, బొమ్మ నర్సింహులు, కామెడీ లింగారెడ్డి పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్ధులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ

*నడిగూడెం, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

విద్యాశాఖ ఉన్నతాధికారుల మేరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మార్చిలో జరగబోయే వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు గాను ఈ తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ నెల 12న తరగతులు ప్రారంభించారు. ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు తిరిగి సాయంత్రం 4:30 గంటల నుండి 5:30 గంటల వరకు రోజు రెండు గంటల పాటు ప్రత్యేక తరగతులు కొనసాగిస్తున్నారు. రోజుకొక సబ్జెక్టు వారీగా టైం టేబుల్‌ను ఏర్పాటు చేసుకుని తరగతులను నిర్వహిస్తున్నారు. సాయంత్రం వేళల్లో కొన్ని పాఠశాలల్లో దాతలు ముందుకు వచ్చి స్నాక్స్‌ను



విద్యార్థులకు అందజేస్తున్నారు. మరికొన్ని పాఠశాలల్లో స్నాక్స్ ఏరా ్పటు చేయని పరిస్థితి నెలకొంది. సిలబస్‌లు పూర్తి కావడంతో ప్రత్యేక తరగతుల్లో సబ్జెక్టుల వారీగా రివిజన్ చేస్తున్నారు. టెస్టులు నిర్వహించడం, తిరిగి పాఠాలను భోదించడం తదితర కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక తరగతుల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో ప్రత్యేక తరగతులు నిర్వహించడం సర్వసాధారణం. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ముందు జాగ్రత్తగా ఉన్నతాధికారులు ప్రత్యేక తర గతుల నిర్వహణకు ఉత్తర్వులు జారీ చేసి అమలుకు చర్యలు తీసుకుంటున్నారు. తరగతుల సక్రమ నిర్వహణకు జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు కూడా తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొంటున్నారు.

# సుబ్రహ్మణ్యస్వామి కలశ పూజ మహోత్సవం

*కోదాడ రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం సుబ్రహ్మణ్యస్వామి వారి మహా కావడి కలశ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రామాలయం నుండి 108 కలశాలతో మహా కావడా మహోత్సవం ఊరేగింపుతో అయ్యప్ప స్వామి దేవాలయం వరకు నిర్వహించబడింది. సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి కలశాలతో ప్రత్యేకమైన అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని రంగా థియేటర్ సెంటర్ నుండి మహా కావడి కలశాలను మోస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. అభిషేకాలు, పూజ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాత వంగవీటి నర్సింహారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు 1500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేపాల



ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి, దంతాల నాగయ్య, బేతోలు గురుస్వామి, బొలిశెట్టి కృష్ణయ్య, సుబ్బిశెట్టి, కొక్కు లక్ష్మీనారాయణ, సత్యం, శ్రీను, ఒరుగంటి శ్రీను, రామనాధస్వామి, ప్రసాద్, అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు సారునీరు అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 27 ప్రభాతవార్త :*

బునాధిగాని కాల్వ ద్వారా మోటకొండూర్, ఆత్మకూర్ రూతులకు సాగునీరు అందించడమే తమ లక్ష్యమని ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సర్వేపల్లిలో తన స్వంత నిధులతో బునాదిగాని కాల్వ పునఃనిర్మాణ పనులు ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు కాల్వ నిర్మాణానికి పుల్లాయిగూడెం వరకు 20 కిలోమీటర్ల మేర పూర్తిచేసి సాగునీరు అందిస్తామన్నారు. గతంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, నిధుల కొరత కారణంగా పనులు నిలిచిపోయాయని అన్నారు. బునాదిగాని కాల్వకు బస్వాపురం ప్రాజెక్టు ప్యాకేజి 16 ద్వారా భువనగిరి మండలం వీరవెల్లి వద్ద గోదావరి జలాలను బునాదిగాని కాల్వలో కలిపే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ప్రాజెక్టు



నిర్మాణానికి రాష్ట్ర మంత్రి టి.హరీష్‌రావు, జిల్లా మంత్రి జి.జగదీశ్వర్‌రెడ్డిలు సహకరించార్నారు. కాల్వ నిర్మాణాన్ని గ్రావిటీ ద్వారా, సాంకేతిక మార్పులతో పూర్తిచేసి రైతులకు భూగర్భ జలాలు పెరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుంకిశాల ఎల్లయ్య, మోటకొండూర్ జెడ్పిటిసి పల్ల వెంకట్‌రెడ్డి, ఆత్మకూర్ ఎంపిటిసి యాక కవిత ఇంద్రారెడ్డి, సర్పంచ్‌లు కొప్పులు శ్రీనివాస్‌రెడ్డి, లగ్గాని రమేష్, టిఆర్ఎస్ నాయకులు గడ్డం దశరథ గౌడ్, కోరె బిక్షపతి, బి.ఉప్పలయ్య, పి.సత్యనారాయణరెడ్డి, నీటి పారుదల శాఖ డీఈ సునీల్ ప్రసాద్, మండలంలోని వివిద గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

# బాలికల పట్ల వివక్షత చూపరాదు: ఎంపీపీ భూరెడ్డి కళావతి

*నూతనకల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

బాలికల విద్య పట్ల లింగ వివక్షత చూపరాదని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మండల సర్పంచ్‌లకు జెండర్ సమానత్వంపై శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ బాలికల ఉన్నత విద్యా అవకాశాలకు ఉన్న అడ్డంకులను తొలగించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామపంచాయతీలో వివాహ నమోదు చేయాలని కోరారు. కుటుంబంలో బాల బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలని తెలిపారు. సమాజంలో బాల బాలికల మధ్య




ఉన్న అంతరాలను తొలగించాలని, బాలికల సమస్యలను తెలుసుకొనుటకు ఒక ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేయాలని, ఉన్నత విద్యా అవకాశాలు అందుబాటులో ఉండేలా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి బాలికల మహిళల సమస్యలపై గ్రామ సభను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చూడీ లింగారెడ్డి, ఎంపీడీవో ఇందిరా పట్టేటి వినోద రాజు, కొచ్చర్ల బాబు, మరాఠీ రామస్వామి, నరసింహా, గూగులోతు శంకర్ నాయక్, బొల్లెపల్లి అశోక్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, భాస్కర్, సిహెచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జరిగే ఆదివాసీ జాతీయ ఎగ్జిక్యూటివ్ సమావేశానికి హాజరైన నేనావత్ కిషన్‌నాయక్

*చింతపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త*



దేవరకొండ నియోజకవర్గానికి చెందిన అఖిల భారత ఆదివాసీ కోఆర్డినేటర్, పిసిసి సభ్యుడు నేనావత్ కిషన్‌నాయక్, వీరితో పాటు జాతీయ కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు జగన్‌లాల్‌నాయక్, లంబాడీ హక్కుల పోరాట సమితి 7చైర్మన్ భీల్యానాయక్‌లు ఢిల్లీలో జరిగిన ఆదివాసీ మహాసభలకు మంగళవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గిరిజన ఆదివాసీ హక్కుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చర్చించేందుకు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. దేశంలో ఉన ్న ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం చర్చించేందుకు దేవరకొండ నియోజకవర్గం నుండి వెళ్లడంహర్షించదగ్గ విషయమన్నారు.

# ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

## అదనపు కలెక్టర్ యస్. మోహన్‌రావు

*సూర్యాపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*



ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ యస్.మోహన్‌రరావు బుుడతెలిపారు. మంగళవారం ఉదయం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాది కల్పనా పథకాన్ని యువత వినియోగించుకోవాలని, జిల్లా అబివృద్ధికి భాగ్యస్వామ్యం కావాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వ్యక్తులుల, ఆర్థిక సాయం పొందేందు గరిష్టంగా ప్రాజెక్ట్ వ్యయపరిమితి రూ.50 లక్షలు, సేవా రంగ పరిశ్రమలకు రూ.20 లోలు. ఈ పథకంలో 25శాతం నుండి 35 శాతం వరకు సబ్సిడీని పొందవచ్చని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

# అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

## ఎమ్మార్వోకి వినతి

*ఆలేరుటౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

ఆలేరు నగర పురపాలక సంఘంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను హర్హులకు అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కొత్త లబ్దిదారులకు బీరప్ప గుడి 1089,90 సరేన్వ నెంబర్‌లో పట్టాలు అందజేశారని, వాళ్లే అర్హులలులల ఎంపిక చేశారని విమర్శించారు. అధికారరర పార్టీటకి చెందిన నాయకులుల కూడా జాబితా ఉన్నారని, అఖిలపక్షం కమిటీ వేసి నిజమైన నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుత్తా శమంతక రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు తునికి దశరథ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

